# తెలంగాణలో క్రీడలకు పెద్దపీట

హైదరాబాద్,గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని తెలంగాణ ప్రభుత్వం సిద్ధం అయ్యిందని.. గ్రామీణ స్థాయి నుంచి సీఎం కప్ ను ఏర్పాటు చేస్తున్నట్లు సాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. ఎల్బీ స్టేడియంలో గురువారం సాయంత్రం4గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా క్రీడా జ్యోతిని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలోని స్థలెల్లో ఈ సీఎం కప్ ఉండబోతుంది. ఈనెల 21నుంచి ప్రతి గ్రామంలో గ్రామస్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభమవుతాయి. 6 అథ్లెటిక్స్, కోకో, వాలీబాల్, ఏర్పాటు చేశాం. 21నుంచి 24 వరకు గ్రామీణ స్థాయి పోటీలు నిర్వహిస్తాం. 24 నుంచి 30 వరకు మండల స్థాయి పోటీలు ఉంటాయి. నవంబర్8 నుంచి 13 వరకు జిల్లా స్థాయి పోటీలు ఉంటాయి. 28నవంబర్ డిసెంబర్ 5వరకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తాం. గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడాపోటీలు ఏర్పాటు చేస్తున్నాం. రాజకీయాలకు తావులేకుండా క్రీడాపోటీలు జరుపుతాం. సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో ముందుకెళ్తున్నాం.. అని సాట్ ఛైర్మన్ తెలిపారు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :195 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 04-10-2024 | పేజీలు:4 వెల: 2.00


## జర జాగ్రత్తగా మాట్లాడండి.. కాంగ్రెస్ నాయకులు, మంత్రులకు పీసీ చీఫ్ వార్నింగ్



హైదరాబాద్: జర జాగ్రత్తగా మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులు, మంత్రులకు పీసీ చీఫ్ (పీసీసీ అధ్యక్షుడు) మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. సమాజంలో ఒకరి గురించి ఒకరు చెడుగా మాట్లాడుతున్నారు. సమంత పై మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలను భేషరతుగా ఉపసంహరించుకున్నారు. ఇరువైపులా మహిళలు ఉన్నారు.. అందుకే ఈ వివాదాన్ని ఇంటితో ముంచాలని సినీ ప్రముఖులకు విజ్ఞప్తి చేశారు. మహిళల మనోభావాలను కించపరచాలని ఆమె ఉద్దేశ్యం కాదని చెప్పారు.సమంత, నాగచైతన్యపై కొండా సురేఖ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆమె మాటలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారు. సమంతకు మద్దతుగా నిలుస్తున్నారు. సినీ పరిశ్రమకు చెందిన సెలబ్రిటీలు, సినీ సోదరుల సభ్యులను టార్గెట్ చేయడం సిగ్గు చేటని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. 'మా' సభ్యులపై ఇలాంటి దుర్మార్గపూరిత మాటల దాడులను చిత్రపరిశ్రమ తరపున అంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తాం. సంబంధం లేని వ్యక్తులను, ప్రత్యేకించి మహిళలను తమ రాజకీయ వ్యవహారాల్లోకి లాగడం, అసహ్యకరమైన కల్పిత ఆరోపణలు చేసేలా.. రాజకీయ నేతలు ఎవరూ ఈ స్థాయికి దిగజారకూడదన్నారు.వ్యక్తిగత పరిస్థితులను రాజకీయ మందుగుండులా వాడుకోవడం నాకు చాలా బాధ కలిగించిందని విక్టరీ వెంకటేష్ అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారి వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసం ఆయుధంగా మార్చడం దురదృష్టకరం. పబ్లిక్‌గా మాట్లాడేటప్పుడు గౌరవాన్ని కాపాడుకోవాల్సిన నైతిక బాధ్యత పబ్లిక్ ప్రజాప్రతినిధులపై ఉంది. వ్యక్తిగత జీవితాలను రాజకీయ రంగంలోకి లాగడం ఎవరికీ ఉపయోగం ఉండదు. అలా చేసిన వారికి బాధను మాత్రమే మిగులుస్తుంది. ముఖ్యమైన నాయకత్వ స్థానాల్లో ఉన్న వ్యక్తులు సంయమనం పాటిస్తూ.. సానుభూతి చూపించాలని కోరుకుంటున్నారని చెప్పారు.సినీ పరిశ్రమ ఇలాంటి వేధింపులను సహించదు..చాలని సీనియర్ నటి ఖుష్బూ సుందర్ అన్నారు. మీరు ఓ మహిళగా ఉండి.. మరొక మహిళపై ఇలాంటి నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేసినందుకు మొత్తం సినీ పరిశ్రమకు క్షమాపణ చెప్పాలి. భారతదేశంలో ప్రజాస్వామ్యం అనేది వన్ వే ట్రాఫిక్ కాదు.. కానీ మేము మీ స్థాయికి దిగజారలేము.

## హెచ్‌సీఏలో 20 కోట్ల ఫ్రాడ్.. అజారుద్దీన్‌కు ఈడీ సమన్లు



హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ సంఘంతో లింకున్న మనీల్యాండరింగ్ కేసులో.. మాజీ క్రికెటర్ అజారుద్దీన్(అజారుద్దీన్)కు ఇవాళ ఈడీ నోటీసులు జారీ చేసింది. 2020 నుంచి 2023 వరకు హెచ్‌సీఏలో జరిగిన అక్రమాలపై ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో పలు ఫిర్యాదులు ఉన్నాయి. ఆ సమయంలో హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజార్ పనిచేశారు.

క్రికెట్ బాల్స్, బకెట్ చైర్స్, జిమ్ పరికరాలకు కొనుగోళ్లలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉప్పల్లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఆర్ నమోదు చేసింది ఈడీ. ఈ విషయం ఇప్పటికే అజరుద్దీన్ బెయిల్ పొందారు. అయితే తాజాగా విచారణ చేపట్టాలని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది.భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మాజీ, ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన అజా రుద్దీన్ ఎంపీ.. గురువారం ఈడీ ముందు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. హెచ్‌సీఏలో 20 కోట్ల మోసం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో ఈడీ విచారణ చేపడుతున్నది. ఇదే కేసులో మాజీ క్రికెటర్లు అర్షద్ అయూబ్, శివలాల్ యాదవ్‌లను గత డిసెంబర్‌లో విచారించారు.సీఏ కేసులో మాజీ మంత్రి, హెచ్‌సీఏ మాజీ అధ్య క్షుడు జీ వినోద్‌ను కూడా ఈడీ ప్రశ్నించింది. గత ఏడాది నవంబర్‌లో వినోద్, శివలాల్ యాదవ్, అర్షద్ అయూబ్ ఇండ్లల్లో ఈడీ సోదాలు కూడా చేపట్టింది. మనీల్యాండరింగ్ చట్టం కింద 9 ప్రదేశాల్లో తనిఖీలు జరిగి. ఏసీబీ నమోదు చేసిన మూడు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ విచారణ మొదలుపెట్టింది. ఉప్పల్ స్టేడియం కోసం డీజీ సెట్లు, ఫైర్‌ఫైటింగ్ సిస్టమ్స్, కెనోపీల ఖరీదులో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.గత ఏడాది అక్టోబర్‌లో అజరుద్దీన్‌పై నాలుగు క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి. సుమారు 3.85 కోట్ల నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉప్పల్ పోలీసు స్టేషనులో ఆ కేసులు బుక్ చేయబడ్డాయి. చీటింగ్, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర కింద అజార్‌పై కేసులు పెట్టారు. హెచ్‌సీఏకు చెందిన నాలుగు కేసుల్లోనూ గతంలో సిటీ కోర్టు అజార్‌కు బెయిల్ మంజూరీ చేసింది. 2019లో హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజార్ ఎన్నికయ్యారు. ఆయన 2023 ఫిబ్రవరి వరకు ఆ బాధ్యతలు నిర్వర్తించారు.

## ఇక్కడే పడుకుంటాం.. జేసీబీ లను అడ్డుకుంటాం..

హైదరాబాద్,ఇక్కడే పడుకుంటాం.. జేసీబీ లను అడ్డుకుంటామని మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు.కేసీఆర్ హైదరాబాదులో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అన్నీ అనుమతులు తెచ్చారన్నారు. కానీ అక్కడ ఫోర్థ్ ఎస్టేట్ కట్టి రియల్ ఎస్టేట్ చేస్తాడు అంట అన్నారు. రేవంత్ రెడ్డి నీవు బ్రోకర్ వా? రాష్ట్రానికి సీఎంవా? అని కీలక వ్యాఖ్యలు చేశారు. హైకోర్టు రేవంత్ రెడ్డిని ఫార్మా కంపెనీ ఉందా లేదా అని ప్రశ్నిస్తే ఉంది అని చెప్పాడు కానీ ఎంత భూమి ఉందో చెప్పటం లేదన్నారు. మూసీ సుందరీకరణ అంటూ ఇళ్ళు కూలగొడుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పే దల భూములు గుంజుకోవటం, ఇళ్లు కులగొట్టడంనా..? అని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్ లో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇస్తామన్నారు. రాహుల్ గాంధీతో చెపించాడు.. ఇప్పుడు రాహుల్ రేవంత్ రెడ్డికి మొట్టికాయలు వేస్తావా లేదా%ొ%? అని ప్రశ్నించారు.మూసీ నీ మంచిగా చేస్తా అంటున్నావ్.. మరి మంజీరా కలుషితం చేస్తావా? అన్నారు. హైద్రాబాద్ ప్రజలకు కలుషిత మంజీరా నీళ్లను ఇస్తావా? అని తెలిపారు. పాల లాంటి నిలల్లో విషయం చుక్కలు కలుపుటవా రేవంత్ రెడ్డి అన్నారు. పేదల కోసం ఢిల్లీలో కోర్టు లో కేసు వేస్తాం.. మీరు ధైర్యంగా ఉండండి అన్నారు. ఇక్కడే పడుకుంటాం.. జేసీబీ లను అడ్డుకుంటాం.. భూములు మాత్రం లాక్కొనివ్వం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం



మంచి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములు గుంజుకుంటుందన్నారు. ఫార్మా కంపెనీ వస్తే గాలి, నీరు, కాలుష్యం అవుతుందన్నారు. నీరు తాగినా, గాలి పిల్చినా అనారోగ్యం పాలవుతారని మండిపడ్డారు. మీరు ధైర్యంగా ఉండండి.. బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా ఉంటుందన్నారు. భూములు ఇవ్వడానికి ఎవరూ తెలియకుండా సంతకాలు పెట్టవద్దన్నారు. హైడ్రా ద్వారా ఇప్పటికే నలుగురిని రేవంత్ రెడ్డి చంపేశాడన్నారు. మీరు భయపడి..ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని బాధితులకు సూచించారు.

## మూసీ సుందరీకరణకు బీజం వేసిందే బీఆర్ఎస్



హైదరాబాద్ : మూసీ సుందరీకరణకు బీజం వేసిందే బీఆర్ఎస్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ%ొ% పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అప్పట్లో మూసీ సుందరీకరణకు బీజం వేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారం కోల్పోగానే మూసీ బెల్ట్ ఏరియాలోని నిరుపేదలు ఆ పార్టీకి గుర్తొచ్చారని ఎద్దేవా చేశారు.అనంతరం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి ఒక్క మంచి పని కూడా చేయలేదని ఆరోపించారు. నిరుపేదలు నివాసం ఉంటున్న బస్తీలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఇలా.. కూల్చివేతలతో సర్కార్ మంచి పేరు తెచ్చుకోవాలనుకుంటుందా అని ప్రశ్నించారు.

### ఏకపక్షంగా పేదల ఇళ్లు కూల్చివేత

పేదల ఇళ్ల కూల్చివేతల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం అందరికీ మంచి చేయాలని, ఇలా ఇబ్బంది పెట్టే పనులు చేయకూడదని హితవు పలికారు. పేదల ఇళ్ల కూల్చివేతలకు తమ పార్టీ విరుద్ధమన్నారు.

### మంత్రి సురేఖ వ్యాఖ్యలపై ఖండన

అక్కినేని కుటుంబం, హీరోయిన్ సమంతపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి మహిళగా ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. మహిళలు, కుటుంబాల గురించి మాట్లాడటం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అలవాటైపోయిందని మండిపడ్డారు. ఇలాంటి సంస్కృతిని కేసీఆర్, కేటీఆర్ మొదలు పెడితే.. రేవంత్ అండ్ కో కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. రాజకీయాల్లో ఇలాంటి నాయకులను బహిష్కరించాలని కిషన్‌రెడ్డి అన్నారు.

## జైళ్లలో కుల వివక్షను అరికట్టాలని పిల్..



న్యూఢిల్లీ, జైళ్లలో కుల వివక్షను అరికట్టాలని దాఖలైన పిల్‌పై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. కుల ప్రాతిపదికన పనిని విభజించడం ద్వారా జైలు మాన్యువల్ నేరుగా వివక్ష చూపుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది.కింది కులాల ఖైదీలకు మాత్రమే శుభ్రపరిచే పని, అగ్రవర్ణ ఖైదీలకు వంట పనులు ఇవ్వడం ఆర్టికల్ 15ను ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించింది. జైళ్లలో కుల వివక్షను ప్రోత్సహించే జైలు మాన్యువల్‌లోని నిబంధనలను మార్చాలని సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది.

### సుప్రీంకోర్టు చారిత్రాత్మక నిర్ణయం

కుల ప్రాతిపదికన జైళ్లలో పనులు పంచడం సరికాదని సుప్రీంకోర్టు పేర్కొంది. కులం ఆధారంగా పని అప్పగించకూడదు. జైలు నిబంధనలలో స్పష్టమైన వివక్ష ఉందని కోర్టు పేర్కొంది. షెడ్యూల్డ్ కులాల ఖైదీలకే క్లీనింగ్ పనులు అప్పగించడం విస్మయం కలిగిస్తోంది. అదేవిధంగా ఇతర కులాల ఖైదీలకు ఆహారం వండుకునే పని కల్పించారని మండిపడింది. జైలు మాన్యువల్‌లోని ఖైదీల కులానికి సంబంధించిన వివరాల వంటి సూచనలు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. దీనితో పాటు, శిక్ష పడిన లేదా అండర్ ట్రయల్ ఖైదీల రిజిస్టర్ నుండి కుల కాలమ్‌ను తొలగించాలి. జైళ్లలో కుల వివక్షపై సుప్రీం కోర్టు స్వయంగా విచారణ చేపట్టింది. ఈ నిర్ణయానికి అనుగుణంగా నివేదికలు సమర్పించాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించింది.

జైలులో క్లీనింగ్ పనులు కేవలం కింది కులాల ఖైదీలకు మాత్రమే అప్పగించవద్దని సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. ఇది ఆర్టికల్ 15 ఉల్లంఘన అంటూ వ్యాఖ్యానించింది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వెంటనే జైలు మాన్యువల్‌లో మార్పులు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం అమలుకు సంబంధించిన నివేదికను కూడా కోర్టులో సమర్పించాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది దేశ సర్వోన్నత న్యాయస్థానం.

## సమంతపై నా వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా: మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్: నటి సమంతపై మంత్రి కొండా సురేఖ (మంత్రి కొండా సురేఖ) చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. నాగచైతన్య, సామ్ విడాకులపై ఆమె మాట్లాడిన తీరుపట్ల సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో తాను చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారు. మహిళా నాయకుల పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణిని ప్రశ్నించాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. మీ మనోభావాలు దెబ్బతీయాలని తన ఉద్దేశం కాదని అన్నారు. స్వయంశక్తితో మీరు ఎదిగిన తీరు తనకు ఆదర్శమని పేర్కొన్నారు. మీరు మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యలు ఉపసంహరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అన్యదా భావించకూడదని ఎక్స్ వేదికగా నటి సమంతకు మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.'నా వ్యాఖ్యల ఉద్దేశం మహిళల పట్ల ఒక నాయకుడి చిన్నచూపు ధోరణిని ప్రశ్నించడమే కానీ మీ మనోభావాలను దెబ్బతీయడం కాదు. స్వయం శక్తితో మీరు ఎదిగిన తీరు నాకు కేవలం అభిమానం మాత్రమే కాదు.. ఆదర్శం కూడా. నా వ్యాఖ్యల పట్ల మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైనట్లైతే బేషరతుగా నా వ్యాఖ్యలను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నాను.. అన్యద భావించవద్దు.' అంటూ సురేఖ ట్వీట్ చేశారు.కాగా, తీరుపై సమంత ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఓ సామాజిక మాధ్యమంలో ఒక ప్రకటన చేసిన సమంత.. మంత్రి సురేఖను సున్నితంగా మందలించారు. సమాజంలో నిలబడి పోరాడటానికి ఎంతో ధైర్యం, బలం కావాలని, దయచేసి తనను చిన్నచూపు చూడొద్దంటూ ఒకింత హెచ్చరించినంత పనిచేశారు. ఓ మంత్రి మాటలకు విలువ ఉంటుందని గ్రహించాలని చురక అంటించారు. ఇతరుల వ్యక్తిగత విషయాల పట్ల మాట్లాడేటప్పుడు బాధ్యతగా, గౌరవంగా ఉండాలంటూ హుందాగా హితవు చెప్పారు. విడాకులు తన వ్యక్తిగత విషయమని, దయచేసి దానిపై ఊహాగానాలు మానుకోవాలని పరోక్షంగా తెలియజేయండి. తమ వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచుకోవడం అంటే ఇతరులు వాటిని తప్పుగా ప్రచారం చేయడం కాదని ఉద్బోధించారు. సమంత విడుదల చేసిన ప్రకటన పూర్తిపాఠం ఇలా ఉంది.'మహిళగా ఉండటానికి, బయటకు వచ్చి పని చేయడానికి, గ్లామర్ పరిశ్రమలో నిలబడి పోరాడటానికి చాలా ధైర్యం, బలం కావాలి. కొండా సురేఖ గారు.. ఈ ప్రయాణం నన్ను మార్చినందుకు గర్వపడుతున్నా. దయచేసి చిన్నచూపు చూడకండి. మంత్రిగా మీ మాటలకు ఎంతో ప్రాధాన్యముంటుందని మీరు గ్రహించారని అనుకుంటున్నాను. వారి వ్యక్తిగత విషయాలను గుర్తించి మాట్లాడేటప్పుడు బాధ్యతగా, గౌరవంగా ఉండాలని వేడుకుంటున్నా. నా విడాకులు నా వ్యక్తిగత



అంశం. దానిపై ఊహాగానాలు మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మా వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచాలని అనుకోవడం అంటే ఇతరులు దానిపై తమ ఇష్టం వచ్చినరీతిగా మాట్లాడాలని కాదు. నా విడాకులు పరస్పర అంగీకారం, సామరస్యపూరకంగా జరగాలని స్పష్టం చేస్తున్నాను. ఇందులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదు. మీ రాజకీయ వివాదాల నుంచి నా పేరును దూరంగా ఉంచగలరా? నేను ఎప్పుడూ రాజకీయాలకు అతీతంగా ఉంటాను. అలాగే ఉండాలని కోరుకుంటున్నా' అని తెలియజేసారు.

### ఈశా ఫౌండేషన్ కు వ్యతిరేకంగా హైకోర్టు విచారణపై స్టే!

న్యూఢిల్లీ: సద్గురు జగ్గి వాసుదేవ్ కు చెందిన ఈశా ఫౌండేషన్ కు వ్యతిరేకంగా నమోదైన అన్ని క్రిమినల్ కేసుల రిపోర్టులను అందించాలని తమిళనాడు పోలీసులను మద్రాస్ హైకోర్టు ఆదేశించిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు గురువారం స్టే ఇచ్చింది.విచారణ త్వరగా జరపాలని ఫౌండేషన్ సుప్రీంకోర్టును కోరింది. దానికి కేంద్రం కూడా అనుకూలంగా వ్యవహరించింది. సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా "హైకోర్టు చాలా జాగ్రత్తగా ఉండాలి" అన్నారు. ఇద్దరు యువతులను ఫౌండేషన్ బలవంతంగా నిర్బంధించిందని ఆరోపిస్తూ హైకోర్టులో దాఖలై పిటిషన్ ను కూడా భారత ప్రధాన న్యాయమూర్తి డివై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తనకే బదిలీ చేసుకుంది. ఆ ధర్మాసనంలో న్యాయమూర్తులు జెబి. పార్థివాలా, మనోజ్ మిశ్రా కూడా ఉన్నారు.వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆ ఇద్దరు మహిళలను ధర్మాసనం విచారించాకే తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఇద్దరు మహిళల్లో ఒకరు "తమ తండ్రి గత 8 ఏళ్లుగా తమని వేధిస్తున్నాడు" అని తెలిపింది."ఈ అంశాలు ఆధ్యాత్మిక స్వేచ్ఛకు సంబంధించినవి.

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి నిరసన సెగ..

దుబ్బాక: దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. ఇటీవల దుబ్బాకలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై సామాజిక మాధ్యమాల్లో అసభ్య వ్యాఖ్యలతో ట్రోలింగ్ చేయడం వెనుక దుబ్బాక బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హస్తముందని ఆరోపిస్తూ దుబ్బాకలో ఎమ్మెల్యే పర్యటనను కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారు.ఎమ్మెల్యే కాన్వాయ్ పైన కాంగ్రెస్ నాయకులు కోడిగుడ్లతో దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల నినాదాలతో దుబ్బాక పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.దుబ్బాకలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్ చెక్కుల పంపిణీ చేసిన తర్వాత స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశానికి వెళుతున్న సమయంలో ఈ నిరసన



వ్యక్తమైంది.

## సంపాదకీయం

**శుక్రవారం 04-10-2024**

# మూసీ ప్రజల ఆగ్రహావేశాలను గుర్తించాలి !

ఏ ప్రభుత్వం వచ్చినా..తమ ప్రాధాన్యాలనే ఎంచుకుంటున్నారు తప్ప ప్రజల ఎజెండాతో ముందుకు పోవడం లేదు. ప్రజలకు ఏం చేస్తే మేలు కలుగుతుంది..దీర్ఘకాల సమస్యలను ఎలా పరిష్కరించాలి అన్న ధ్యాస కాని, పట్టుదల కానీ ఉండడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే ఉంది. ఒక్కరి నాయకత్వంలో ప్రభుత్వం నడవడం లేదని తేలిపోయింది. మంత్రులు ఎవరికివారు ముందుకు సాగుతు న్నారు. ఎవరికి తోచిన ప్రకటనలు వారు చేస్తున్నారు. సమిష్టిగా నిర్ణయాలు జరగడం లేదన్న ప్రచారం వస్తోంది.రుణమాఫీ విషయంలో స్పష్టత లేకుండా పోయింది. రేషన్ కార్డుల్లో స్పష్టత లేదు. అనర్హుల కార్డులు తొలగించే చర్యలు కానరావడం లేదు. బియ్యం ధరలను పెంచడం లేదు. ఆరోగ్యశ్రీపైనా స్పష్టత లేదు. ఆస్పత్రులను బలోపేతం చేస్తే ఆరోగ్యశ్రీ అవసరం లేకుండా చేయవచ్చు. కానీ అలాంటి కార్యక్రమాలు కదలడం లేదు. అక్రమ నిర్మాణాలపైనా స్పష్టత కానరావడం లేదు. హైడ్రా చేపట్టిన కొన్ని కూల్చివేతలపై ప్రజల్లో స్పందన వచ్చిది. కానీ మూసీ కూల్చివేతల సరికి వచ్చే సరికి వ్యతిరేకత పెరుగుతోంది. మూసీ సుందరీకరణ ఎంత ముఖ్యమో..అక్కడి ప్రజల జీవనం కూడా అంతే ముఖ్యం. వారి అస్తుల రోణ కూడా అంతే ముఖ్యం అని తొలుత గుర్తించాలి. అంటే సామాన్యుల విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సి ఉంది. గత 20 ఏళ్లుగా ఆక్రమణలను చూసీచూడనట్లుగా వదిలేసి ఇప్పటికిప్పుడు ప్రజలను రోడ్డున పడేస్తామంటే సరికాదు. బ్యాంక్ లోన్లపై ప్రభుత్వం ఏం చేయబోతుందో చెప్పడం లేదు. జాగాలు అమ్మినవారు ఎవరు..రిజిస్ట్రేషన్ చేసిన వారు..కరెంట్ ఇచ్చిన వారు,నల్లా ఇచ్చిన వారంతా ప్రభుత్వాధికారులే అని మరవరాదు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఆచరణ సాధ్యమయ్యే పనులే చేపట్టాలి. చెరువులు, జలాశయాల పరిరక్షణ అవసరమే. అంతమాత్రాన ఈ విషయంలో సామాన్యుల జీవితాలు కూడా ముఖ్యమేనని గమనించాలి. మూసీలో ఆక్రమణల పేరిట వేలాది ఇళ్లు కూల్చడం ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తుంది. హైడ్రా చర్యల వల్ల ఏ పాపం తెలియనివాళ్లు నిరాశ్రయులు అవుతున్నారు. ఫాం హౌజ్‌లను, అతిథి గృహాలను నిబంధనలను అతిక్రమించి నిర్మిస్తే కూల్చినా ఫర్వాలేదు. అన్ని అనుమతుల తో పేదలు, మధ్యతరగతివారు నిర్మించుకున్న ఇల్లను అదికూడా, దశాబ్దాల క్రితం నిర్మించుకున్న వాటిని తొలగించాలనుకోవడం మంచిది కాదు. ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖంను అక్రమించడం పరిపాటిగా మారింది. రాజకీయ పార్టీలు ఇందుకు బాధ్యత వహించాలి. ఈ చర్యలను ఇకముందు ప్రోత్సహించకుండా చూసుకోవాలి. మూసీ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనుకోవడంలో తప్పు లేదు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం కూడా తప్పుకాదు. అయితే... దశాబ్దాలుగా మూసీలో ఆక్రమణలు జరిగాయి. వేలాది మంది ఇళ్లను నిర్మించుకున్నారు. ఫాం హౌస్‌ల కూల్చివేతలు జరిగినప్పుడు ప్రజల్లో సానుకూల స్పందన ఏర్పడింది. అయితే, హైడ్రా దూకుడు పెంచి సామాన్య ప్రజలు నిర్మించుకున్న ఇళ్లను కూడా కూల్చివేయడం ప్రారంభించగానే ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. చెరువులు, జలాశయాల ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లను ముందుగా నిర్ణయించకుండా, ఇతర శాఖల అనుమతులతో నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం సమర్థనీయం కాదు. అందుకే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. దీనిని విపక్షాలు కూడా అవకాశంగా తీసుకుంటున్నాయి. దీంతో హైడ్రా చర్యలకు మొదటికే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తున్న చర్యల విషయంలో ఆచితూచి అడుగు వేయాల్సి ఉంటుంది. మరోవైపు మూసీనది ప్రక్షాళన పేరుతో జనావాసాలను ఖాళీ చేయించడంపై కూడా ప్రజల్లో ఆగ్రహావేశాలు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. క్షేత్రస్థాయిలో విషయాలను తెలుసుకోవాలి. కూల్చివేతలకు తాత్కాలికంగా విరామం ప్రకటించాలి. మొత్తం పరిస్థితిని సమీక్షించాలి. రెండు రోజుల క్రితం సంగారెడ్డి వద్ద ఎవరో చెరువులో నాలుగు అంతస్తుల భవనం నిర్మించుకున్నారు. అలాంటి వాటిని కూల్చగానే ప్రజలు హర్షించారు. మూసీ ఆక్రమణలు జరగడానికి గత ప్రభుత్వాలే కారణం. సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. రాజకీయ పార్టీలు ఒత్తిళ్లు తెచ్చి ఆక్రమణల కు పాల్పడి నిర్మించుకున్న కాలనీలకు ఆయా శాఖల అధికారులతో నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను సమకూర్చాయి. ఓట్లకోసం ఖాళీ స్థలాలను ఆక్రమింపజేయడం మన రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. ఇలా ఆక్రమిత ప్రాంతాల్లో నిర్మితమైన ఇళ్లు చేతులు మారాయి. ఇప్పుడు డబ్బు పెట్టి వాటిని కొనుగోలు చేసినవాళ్లు లబోదిబోమంటున్నారు. కూల్చివేతలపై ప్రజల్లో వ్యతిరేకత బలపడకముందే ప్రభుత్వం మేలుకోవాలి. ప్రజల్లో మరింత వ్యతిరేక వ్యాపించక ముందే ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణలో కూల్చివేతలు మాత్రమే జరుగుతున్నాయని, అభివృద్ధి పక్కకు పోయిందన్న వాదన వస్తోంది. నిజానికి ప్రజలకు ఏం చేస్తే బాగుంటుందో..ఏం చేస్తే రాష్ట్రం బాగుపడుతుందో అలాంటి వాటిపై దృష్టి సారించాలి. ప్రభుత్వం తలపెట్టిన మూసీ ప్రాజెక్టుపై మేధావులు, ఇంజనీర్లతో అధ్యయనం చేయాలి. అక్రమణలకు పాల్పడిన వారిని ముందుగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలకు పాల్పడి ఇళ్లు నిర్మించి విక్రయించిన వారి నుంచి జరిమానా వసూలు చేసి బాధితులకు నష్టపరిహారం చెల్లించడం వంటి చర్యలపై దృష్టిపెట్టాలి. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఆక్రమణ అనేది హక్కుగా మారింది. హైడ్రా చర్యలను తొలుత స్వాగతించిన ప్రజలు, ప్రతిపక్షాలు ఇప్పుడు వ్యతిరేకిస్తున్నారు. అంటే ప్రజలకు ఇబ్బంద ఇకలిగితే ఎవరైనా గళం ఎత్తుతారు. ఈ క్రమంలో హైడ్రాకు విధివిధానలు ఖరారు చేయాలి. ప్రజలకు గుదిబండగా మారిన పథకాలను సమీక్షించాలి. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం వేగం పెంచాలి. గ్రామాల ప్రజలు నగరాలపై పడకుండా గ్రామాల్లో పనులు జరిగేలా మాడాలి. అక్కడ ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. అప్పుడే నగరాలపై భారం కూడా తప్పుతుంది.

# సరిహద్దుల్లో మదగజం! ఏపీలో పంటల ధ్వంసానికి బ్రేక్?

విజయవాడ:కంటికి కనిపించిన అరటి మొక్కల్ని తొక్కేస్తూ.. భీకర ఘర్జనలతో అల్లకల్లోలం సృష్టిస్తున్నాయి. మనుషులు కనిపిస్తే ఎగబడతాయి. తొక్కి ప్రాణం తీస్తున్నాయి. ఇదంతా చాలాకాలంగా జరుగుతోంది. ఉత్తరాంధ్రాలోని శ్రీకాకుళం, విజయనగరం, రాయలసీమలోని చిత్తూరు జిల్లా.. మన్యంలోని గిరిజనులకు అటవీ ప్రాంతాల్లోని ఏనుగుల బెడద ఎక్కువైంది. ఏనుగుల సవ్వడి వినగానే అక్కడి జనం ఊరిని వదిలి పారిపోతారు. ఊళ్లోని పొలాలను తొక్కి నార తీసి.. మరో ప్రాంతానికి ఈ గజ మంద వెళ్లిన తర్వాతనే వారంతా మళ్లీ గూడేనికి చేరుకుని, తమ పంట విధ్వంస స్థితిని చూసి కన్నీరు పెడుతున్నారు.ఇక ఈ సీన్ కనిపించకూడదనే.. ఏపీ సర్కారు ఇటీవల ఓ వ్యూహాన్ని రచించింది. ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో.. బీభత్సాన్ని సృష్టించే ఏనుగుల మంద దూకుడుకు కళ్లెం వేసేందుకు ఏపీ అడవుల్లో కుంకీ ఎనుగులను దిగుమతి చేయనున్నారు. కర్నాటక ప్రభుత్వంతో ఏపీ సర్కారు ఒప్పందం కుదుర్చుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన కృషి ఫలితంగా ఇది సాధ్యం అయ్యింది. ఇంతకీ ఈ కుంకీ ఏనుగులంటే ఏమిటి? ఏనుగుల మంద వీటిని చూసి ఎందుకు బేజారెత్తిపో తుంది అనే విషయాలను చదివి తెలుసుకుందాం. పల్లెల్లో పంటలను ధ్వంసం చేసే ఏనుగుల మందను తరిమికొట్టడానికి.. కుంకీ ఏనుగులను ప్రధాన అస్త్రంగా అటవీ శాఖ సంధిస్తోంది. ఈ కుంకీ ఏనుగుల కథ తెలుసుకోవాలంటే చిత్తూరు జిల్లా కుప్పం వెళ్లాల్సిందే. కౌండిన్య అభయారణ్యంలో ననియాల అటవీ శిబిరం సంరక్షణలో రెండు కుంకీ ఏనుగులు పలకరిస్తాయి. ఈ రెండు ఏనుగులు అటవీ శాఖ సిబ్బంది నుంచి కావల్సినంత ప్రేమ, ఆప్యాయతను పొందుతున్నాయి. పంటల్ని ధ్వంసం చేయడానికి వచ్చే ఏనుగులను తరిమి కొట్టడమే ఈ కుంకీల ప్రత్యేకత. అంతే కాదు.. ఎదురు తిరిగితే వీటితో పోరాడుతాయి. దాడికి వచ్చిన ఏనుగులు తోక ముడిచి పరుగులు తీస్తాయి. ఆ రెండు గజరాజుల పేర్లు జయంత్, వినాయక్. వీటినే కుంకీ ఏనుగులని పిలుస్తారు. అటవీ శాఖ కోసం నౌకరులుగా.. కాదు కాదు.. కట్టు బానిసలుగా.. ఊహూ.. ఆప్యాయంగా పనిచేసే ఈ రెండూ కుంకీలు 17 ఏళ్లుగా చిత్తూరు జిల్లాలోనే కాదు.. ఏపీలోని వివిధ గ్రామాల్లో పంటలను కాపాడే వీర సేనాని పాత్ర పోషిస్తున్నాయి. ఆపరేషన్ కుంకీస్ ప్రారంభమైతే.. అక్కడి ఏనుగులను తరమకుండా తిరిగి వచ్చింది లేదు. ఒక్కోసారి ఒడిశా అడవుల నుంచి వచ్చి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పంటలు ధ్వసం చేసే ఏనుగులను తరమడానికి వీటితో అటవీశాఖ స్పెషల్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ రెండు కుంకీలతో ఆపరేషన్లు జైత్రయాత్రగా సాగుతున్నాయి.

**కుంకీలంటే.. ఎందుకంత భయం..**

కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ఈ మూడు రాష్ట్రాలకు మధ్య చిత్తూరు జిల్లాలోని కుప్పం అటవీ ప్రాంతం త్రికేంద్రంగా ఉంటుంది. ఆ పరిధిలో ఏనుగుల సంచారం ఎక్కువ. పక్క రాష్ట్రాల నుంచి ఏనుగులు తరచూ గ్రామలపైకి వచ్చి పంటలను ధ్వంసం చేస్తుంటే.. 2006లో ననియాల ఏనుగుల క్యాంప్‌కు బీజం పడింది. రెండు మగ ఏనుగులను మాత్రమే కుంకీలుగా ఎంచుకుంటారు. మగ ఏనుగులు మాత్రమే ఒంటరిగా తిరుగుతాయి. ఆడ ఏనుగులు ఎప్పుడూ తమ పిల్లలకు రక్షణగా పెద్ద మందలోనే ఉంటాయి. ఆ ఏనుగులకు ఒక ఆడ ఏనుగు నాయకత్వం వహిస్తుంది. మగ ఏనుగును కుంకీగా ఉపయోగిస్తారు. ఆడ ఏనుగుల మంద పంట పొలాలపై దాడి సమయంలో కుంకీని తీసుకెళ్లగానే అవి తమ మందలోని పిల్ల ఏనుగులకు మగ ఏనుగులకు చిక్కకుండా వీలైనంత వరకూ అక్కడి నుంచి తప్పించుకుంటాయి. అంటే.. కుంకీ ఏనుగులు లైంగిక దాడికి పాల్పడతాయనే భయంతో పారిపోతుంటాయి.

**శిక్షణ మహాకష్టం గురూ..**

అడవిలో స్వేచ్ఛగా తిరిగే ఏనుగులను కుంకీలుగా శిక్షణ ఇవ్వటం అంత సులభం కాదు. ముఖ్యంగా పంటలకు, మనుషులకు హాని చేస్తూ కొరకరాని కొయ్యలా మారిన ఏనుగులనే అటవీశాఖ అధికారులు ఎంపిక చేసుకుని కుంకీలుగా శిక్షణ ఇస్తారు. ఎక్కువగా మనుషులను చంపి, గాయపరచిన ఏనుగులనే గుర్తిస్తారు. వాటిని కష్టపడి మరీ పట్టుకుంటారు. తర్వాత ఆహార నియామాలు పాటిస్తూ, డాక్టర్ల పర్యవేక్షణలో మావటిలతో శిక్షణ ఇస్తారు. 2006 నుంచి ఇక్కడ ఎలిఫెంట్ క్యాంపు పెట్టిన తర్వాత జయంత్, వినాయక్ కుంకీలుగా మారాయి. పంట పొలాలపైకి అటవీ ఏనుగులు వచ్చి, పంటలు



నష్టం చేసే సమయంలో ఈ కుంకీలతో డ్రైవ్ చేస్తారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో శిక్షణ పొందిన ఏనుగుల క్యాంప్ ఇక్కడ మాత్రమే ఉంది" అని ఫారెస్ట్ ఆఫీసర్ మదన్ మోహన్ రెడ్డి చెప్పారు.

**ట్రైనింగ్ యమ సీక్రెట్ గురూ**

ఒక అడవి ఏనుగును కుంకీగా మార్చడానికి వాటికి ఇచ్చే శిక్షణ చాలా క్లిష్టంగా ఉంటుందని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. "ఏ ఏనుగును ఎలా ఎదుర్కోవాలి అనేది మావటి సంకేతాల ఆధారంగానే సాగుతుంది. ఉదాహరణకు మావటిని ఎక్కించుకోవడం, చైన్ తీసుకోవడం, ఏవైనా అడవి జంతువులు వచ్చినపుడు గట్టిగా అరచి భయపెట్టడం లాంటి శిక్షణ ఇస్తుంటారు. కుంకీ చెవిని మావటి తన కాలితో తాకడం, తలపై తట్టడం లాంటి సంకేతాలు ఇస్తుంటాడు. కానీ, వాటికి ఇచ్చే శిక్షణ చాలా సీక్రెట్. "కుంకీగా ట్రైనింగ్ తీసుకున్న తర్వాత అడవిలో ఎన్ని ఏనుగులు వచ్చినా అది ఎదుర్కొంటుంది. వెనక్కి రాదు, ఎలాగైనా సరే, పోయి కొట్టే రావాలా. ఎంత పెద్ద గుంపు వచ్చినా, కొట్టేస్తుంది. మేం ఇచ్చే శిక్షణ అలా ఉంటుంది. ఏనుగులు మందగా వస్తే వాటిని తరిమేస్తుంది. ఒకటి రెండు ఏనుగులు దొరికితే కుంకీల సాయంతో పట్టుకుంటారు. ఏనుగుల మంద ఉన్నప్పుడు పెద్దగా సమస్య ఉండదు. ఒక్క ఏనుగు ఉన్నప్పుడే చాలా ప్రమాదం. అలాంటప్పుడు వచ్చిన ఏనుగు మదమెక్కి ఉంటుంది. దాంతో ఈ ఏనుగుకు కూడా మదం వస్తుంది. ఒక్కోసారి పోరాటం తీవ్రంగా జరుగుతుంది. ఆ సమయంలో కంట్రోల్ చేయడం కూడా కష్టం. . చెవిని కాలితో దడితే ముందుకు పోతుంది. చెవికి వెనుక కాలి తొడను తడితే వెనక్కు పోతుంది. రెంటి మధ్యలో అదిమితే అగిపోతుంది. ఇక "జయంత్, వినాయక్ ఏనుగులు రెండూ ప్రతి రోజూ ఉదయం 9 గంటల లోపే సహజంగా లభించే ఆహారం కోసం అడవిలోకి వెళ్తుంటాయి. డ్రైవ్స్ ఏవీ లేని సమయంలో అవి సాయంత్రం వరకూ అడవిలోనే తిరుగుతుంటాయి. తర్వాత సాయంత్రం వచ్చేటపుడు తాము తినడానికి మర్రి, జువ్వి, రాగి చెట్ల ఆకులు తెచ్చి పెడితే అవి తమ దంతాలపై దాచుకుంటాయి" అని ట్రెయినింగ్? ఇచ్చే ఫారెస్ట్? ఆఫీసర్లు తెలిపారు.

**ఆ రెండు కుంకీల కథ ఏంటంటే..**

అడవి ఏనుగు జయంత్ వయసు సుమారు 54 ఏళ్లు. దీన్ని 1996లో తిరుమల అడవుల్లోని అవ్వాచేరి కోన దగ్గర పట్టుకున్నారు. తిరుపతి జూలో ఉంచి కుంకీగా ట్రైనింగ్ ఇచ్చారు. దీంతోపాటు పట్టుకున్న విజయ్?ను అప్పుడు ఉమ్మడి రాష్ట్రం కావడంతో హైదరాబాద్ జూకు తరలించారు. వినాయక్ వయసు సుమారు 58ఏళ్లు. దీన్ని చిత్తూరు జిల్లా యాదమర్రి మండలం భూమిరెడ్డిపల్లి దగ్గర పట్టుకున్నారు. దీనికి ననియాల ఎలిఫెంట్ క్యాంపులో ట్రైనింగ్ ఇచ్చారు. తర్వాత ఇక్కడున్న గణేష్ అనే మరో కుంకీ ఏనుగును తిరుపతి జూకు పంపించేయడంతో దానికి బదులు ననియాల క్యాంపుకు వినాయక్ వచ్చింది. కుంకీగా ట్రైనింగ్ ఇవ్వడానికి దాని స్థితిని బట్టి మూడు నుంచీ ఆరు నెలలు పడుతుంది.

**పాపం వయస్సు మళ్లింది**

ఇన్నేళ్లూ రైతులకు సేవలందించిన ఈ ఏనుగులు ఇప్పుడు ఉద్యోగ విరమణ వయసుకు చేరుతున్నాయి. ఈ రెండు ఏనుగులకూ ప్రతి దాదాపు నెలకు రూ. 2.5 లక్షలు ఖర్చు అవుతోంది. వీటికి తగిన ఆహారంతో పాటూ, విటమిన్లు కూడా ఇవ్వాలి. ప్రస్తుతం అధికారులు దాతల కోసం చూస్తున్నారు. "వీటి వయసు మీరుతున్న తరుణంలో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. వాటి స్థానంలో కొత్త కుంకీలు కావాలి. వెంకన్న అనే కుంకీ ట్రైనింగ్ లో ఉంది. మరొక కుంకీని పట్టుకుని శిక్షణ ఇవ్వాలని అధికారులు ప్రతిపాదనలు పంపారు. దాతలు ముందుకు వస్తే ఈ కుంకీల జంటను దత్తత ఇవ్వటానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఎనీ హౌ కొత్త కుంకీల రాకతో ఈ జంటకు ఎలాంటి వీడ్కోలు ఇస్తారో?. ఊహించలేం

# వేధిస్తే కఠిన చర్యలు

అమరావతి, వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిని సహించబోమన్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్‌గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు. వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# ఎపి ప్రజలకు ప్రభుత్వం శుభవార్త

గుంటూరు, రేషన్ కార్డుదారులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సబ్సిడీ ధరపై కందిపప్పు, పంచదార అందించనుంది. ఈ మేరకు గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సబ్సిడీపై కార్డుదారులకు కిలో కందిపప్పు, అరకిలో పంచదార పంపిణీ చేశారు. ఈ నెల నుంచి ఒక్కో కార్డుదారునికి రూ.67కే కిలో కందిపప్పు, రూ.17కే అరకేజీ చక్కెర పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరుగుతుండగా.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కాగా, బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు క్వాలిటీని బట్టి రూ.150, రూ.160, రూ.170 ఉండగా.. కిలో షుగర్ ధర రూ.50కి పైగా పలుకుతోంది. దీని ద్వారా రాష్ట్రంలో 4.30 కోట్ల మందికి లబ్ది చేకూరుతుందని వెల్లడించారు. అలాగే, వచ్చే జనవరి నుంచి రేషన్ కార్డుల ద్వారా రాగులు, ఇతర మి÷-లలెట్స్ అందించబోతున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం బస్తాల్లో రేషన్ షాపులకు కందిపప్పు, పంచదార పంపించేదని.. ఇప్పుడు జీఎస్టీ అదనపు భారమైనా ప్యాకింగ్ చేసి నాణ్యమైన సరుకులను అందిస్తున్నట్లు చెప్పారు

# లక్నోలో దారుణ ఘటన

లక్నో,లక్నోలో దారుణం జరిగింది. ఓ డెలివరీ బాయ్‌ను కస్టమర్ దారుణంగా చంపేశాడు. పోలీసుల విచారణలో ఈ దారుణం వెలుగు చూసింది. డెలివరీకి వెళ్లిన ఫ్లిప్ కార్ట్ డెలివరీ బాయ్ తిరిగి రాలేదు. డెలివరీ ఏజెంట్లుఅందరూ కలిసి వెదికారు. కానీ ఫలితం లభించలేదు. చివరికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇందిరా కెనాల్‌లో డెలివరీ బాయ్ మృత దేహం కనిపెట్టారు. ఆ సంచి కూడా అక్కడే ఉంది. చూస్తూంటే ప్రమాదవశాత్తూ చనిపోయినట్లుగా లేదు. ఎందుకంటే.. అటు వైపు అతనికి డెలివరీలు లేవు. ఏం జరిగిందా అని ఆరా తీసిన పోలీసులకు సంచలన విషయాలు తెలిశాయి. అసలు విషయం తెలిసి వారి ఒళ్లు చల్లబడిపోయింది. ఎందుకంటే..నేరం అలాంటిది మరి. చనిపోయిన డెలివరీ బాయ్ పేరు భరత్ సాహు. సిన్సియర్‌గా ఫ్లిప్ కార్ట్ వస్తువులు డెలివరీ చేస్తూంటాడు. ఎప్పట్లాగే అతను.. ఓ ఇంటికి డెలివరీ ఇవ్వడానికి వెళ్లాడు. అది ఐ ఫోన్ 16 ప్రో ఫోన్ . ఓపెన్ బాక్స్ డెలివరీ అని పెట్టాడు.అది కూడా క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ పెట్టుకున్నాడు. దాంతో డెలివరీ బాయ్ ను ఇంట్లోకి పిలిచాడు. ఇంట్లోకి వెళ్లిన భరత్ సాహు .. బాక్స్ ఓపన్ చేసి చూపించాడు. మొత్తం లక్షన్నర రూపాయలు అయిందని ఇస్తే వెళ్లిపోతాన్నాడు. డబ్బులు తెస్తానని వెళ్లిన వ్యక్తి ..తనతో పాటు ఆయుధాన్ని తెచ్చాడు. భరత్ సాహును ఇష్టం వచ్చినట్లుగా కొట్టి చంపేశాడు. ఐ ఫోన్ పై మోజుతో..ఆర్డర్ చేసుకున్న హంతకుడు.. డబ్బులు లేనందువల్ల డెలివరీబాయ్ ను హత్య చేసి పక్కన పడేసి ఫోన్ వాడుకుందామనుకున్నాడు. అనుకున్నట్లుగానే చేశాడు. ఏమి తెలియనట్లుగా ఉన్నాడు . కానీ భరత్ సాహు చేసిన చివరి డెలివరీ.. దానికి సంబంధించిన డబ్బులు రాకపోవడం..అతని బ్యాక్ లో ఫోన్ బాక్స్ కూడా లేకపోవడంతో అనుమానం వచ్చి హంతకుడి ఇంటికి వెళ్లారు. ఆ ఇల్లు చూస్తే అది సాదాసీదాగా ఉంది. లక్షన్నర పెట్టి ఐ ఫోన్ కొనే స్థోమత లేదని తెలిసిపోయింది. దీంతో అక్కడే ఏదో మిస్టరీ ఉందని గుర్తించిన పోలీసులు.. ఆ వ్యక్తిని పట్టుకుని తమదైన శైలిలో కౌన్సెలింగ్ ఇచ్చారు. దాంతో నిజం ఒప్పేసుకున్నాడు. ఫోన్ తీసుకు వచ్చే డెలివరీ బాయ్ ను చంపేసి ఫోన్ తీసుకోవాలన్న ప్లాన్ తోనే బుక్ చేసుకున్నానని తెలిపాడు. ఈ ఘటన సంచలనం సృష్టించింది. డెలివరీ బాయ్స్ అందరూ ఎంతో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని తేల్చి చెప్పిందని అంటున్నారు. అతి భారీ మొత్తాలకు క్యాష్ ఆన్ డెలివరీలు అంగీకరించకపోవడం మంచిదన్న సలహాలు కూడా వినిపిస్తున్నాయి. కారణం ఏదైనా డెలివరీ బాయ్ లు అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో డెలివరీలు ఇస్తున్నారు.

# చెత్తపన్ను రద్దు

మచిలీపట్నం,రాష్ట్ర ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. నేటి నుంచి చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎక్కడా చెత్తపన్ను వసూలు చేయొద్దని అధికారులను ఆదేశించారు. గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్నంలో నిర్వహించిన స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీ అహింసా సిద్దాంతంతో ముందుకెళ్లారు. బానిసత్వం వద్దు.. స్వాతంత్యమే ముద్దు అని నినదించారు. 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్‌కు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. దీనికి అందరం ఆయనకు అభినందనలు చెప్పాలి. నీతి ఆయోగ్‌లో స్వచ్ఛభారత్‌పై ఉపసంఘం ఏర్పాటు చేశారు. దీనికి నేను ఛైర్మన్‌గా ఉన్నాను. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. 2లక్షలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాం. ఏపీని ఓడీఎఫ్ రాష్ట్రంగా మార్చాం.రాష్ట్రంలో 2019లో వచ్చిన ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. రోడ్లపై 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. సంవత్సరం లోపు చెత్త మొత్తం శుభ్రం చేయించాలని పురపాలక మంత్రి నారాయణను ఆదేశించాం. స్వచ్ఛ ఆంధ్రప్రదేశే ధ్యేయంగా ముందుకెళ్లాలి. 2029 నాటికి ఈ లక్ష్యానికి చేరుకోవాలి. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలి. భవిష్యత్తులో రోడ్లపై చెత్త ఉండకూడదు. ప్రజల ఆరోగ్యం బాగుందంటే దానికి కారణం స్వచ్ఛ సేవకులే. కొందరు స్వార్థపరులు ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేశారు. ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకుంటుంది.

# ఏమిటీ గ్యాస్ట్రోనమీ టూరిజం? విదేశీయుల్ని ఆకర్షిస్తున్న భారత్



న్యూఢిల్లీ,కొత్త రుచులను అస్వాదించేందుకు నిత్యం అన్వేషించే వారు మన చుట్టూ చాలామందే కనిపిస్తారు. జిహ్వ చాపల్యం కోసం తినే తిండిని రోటీన్‌గా కాకుండా.. సరికొత్త రుచుల్ని పరిచయం చేసుకోవటం.. వాటిని అస్వాదించే వారి సంఖ్య అంతకంతకూ ఎక్కువ అవుతోంది. విభిన్న ఆహార అలవాట్ల మీద పెరిగే ఆసక్తి కారణంగా ప్రపంచ వ్యాప్తంగా కొత్త రుచుల అన్వేషణ సాగుతోంది. దీంతో కొత్త రుచుల్ని అస్వాదించటాన్ని గ్యాస్ట్రోనమీ టూరిజంగా అభివర్ణించాలి. పాకశాస్త్ర సంస్కృతిని అస్వాదించే పర్యాటకాన్ని గ్యాస్ట్రోనమీ టూరిజంగా పేర్కొంటారు.కొత్త వంటకాల తయారీపై మక్కువతో వివిధ దేశాల్లో పర్యటించే తీరు ఈ మధ్యన ఎక్కువైంది. ఈ విషయంలో భారతదేశానికి విదేశీయులు పెద్ద ఎత్తున వస్తున్నారు. అయితే.. ప్రపంచ వ్యాప్తంగా ఈ టూరిజం ఎక్కువగా ఉన్న దేశం ఏమిటి? అన్నది చూస్తే.. టర్కీ అగ్రస్థానంలో నిలుస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ తరహా పర్యాటకుల్ని ఆకట్టుకోవటం.. సరికొత్త అనుభూతుల్ని పంచే విషయంలో టర్కీ తర్వాతే ఎవరైనా. గత ఏడాది రూ.1.52 లక్షల కోట్లుగా టర్కీ పాక శాస్త్ర పర్యాటక మార్కెట్ నిలిచింది. మరోఏడాదికి (2025 నాటికి) ఈ మార్కెట్ రూ.2.10 లక్షల కోట్లకు విస్తరిస్తుందని అంచనా వేస్తున్నారు.టర్కీ వ్యాప్తంగా 2200 కంటే ఎక్కువ లోకల్ ఫుడ్.. డ్రింక్ వెరైటీలు ఉన్నాయి. ముఖ్యంగా ఆ దేశంలోని గాజియాంటెప్.. అదావా.. హటే.. ఇజ్మీర్ లాంటి నగరాల్లో ఈ టూరిజం ఎక్కువగా ఉంది. అంతేకాదు.. కొత్త తరహా ఆహార తయారీని ప్రోత్సహించేందుకు వీలుగా ప్రత్యేక కోర్సుల్ని.. శిక్షణను టర్కీ అందిస్తోంది. ఆ దేశ రాజధాని ఇస్తాంబుల్ లోనే ఈ తరహా ట్రైనింగ్ సెంటర్లు 16 వరకు ఉండటం గమనార్హం.స్థానిక ఆహార ఉత్పత్తుల్ని ప్రోత్సహించటానికి టర్కీ ఏకంగా 34 గ్యాస్ట్రోనమీ మ్యూజియంలను ఏర్పాటు చేయటమే కాదు.. దేశ వ్యాప్తంగా 360కు పైగా ఎక్కువ పండుగల్ని నిర్వహిస్తుండటం విశేషం. అందుకే టర్కీలోని గాజియాంటెప్ ను సిటీ ఆఫ్ గ్యాస్ట్రోనమీగా యునెస్కో గుర్తించింది. టర్కీ మాత్రమే కాదు మన దేశం కూడా ఈ తరహా టూరిజంకు ఎక్కువ మంది వస్తున్నారు.దక్షిణాదిన మసాలా కూరలు.. ఉత్తరాదిలో మొఘలాయ్ వంటకాలు భారత్ లోని హొటళ్లు పెద్ద ఎత్తున ప్రచారాన్ని కల్పిస్తున్నాయి. వీటికి తోడు వీధుల్లో అమ్మే తినుబండారాలు అదనంగా చెప్పాలి. ఢిల్లీ.. ముంబయి.. కోల్ కతా లాంటి నగరాలు గ్యాస్ట్రోనమీకి అడ్డాలుగా మారినట్లు చెబుతున్నారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే గ్యాస్ట్రోనమీకి అడ్డాలుగా ఈశాన్య భారతం నిలుస్తుంది. ఆ తర్వాత చెట్టినాడ్ విభిన్న ఆహార రుచుల్ని అందిస్తుంది. గోవాలో స్థానిక వంటలు మాత్రమే కాదు అంతర్జాతీయ వంటకాల్ని కూడా ప్రవేశ పెడుతూ.. అందరిని ఆకట్టుకుంటుంది. వీధి వంటల్లో లక్నోలో లభించే నెహారి కుల్చా.. షీర్మల్.. మలై మఖాన్ లు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ఇక.. అమృత్ సర్ లో లభించే చోలే -కుల్చే, జిలేబీ, గులాబ్ జామూన్.. పొడవాటి గ్లాసుల్లో ఇచ్చే లస్సీకి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ ఉంది. ఈ తరహా టూరిజంను పెంపొందించే విషయంలో ఈశాన్య రాష్ట్రాలు ముందున్నాయి. ఈశాన్య భారతంలోని స్థానికులు తయారు చేసి వడ్డించే వివిధ అటవీ.. స్థానిక ఆహార వంటకాల్ని పరిరక్షించేందుకు వీలుగా పెద్ద ఎత్తున ఉత్సవాల్ని నిర్వహిస్తున్నారు. మొత్తంగా గ్యాస్ట్రోనమీ టూరిజం విషయంలో భారత్ 15.6 శాతం వృద్ధి రేటుతో దూసుకెళుతున్నట్లు చెబుతున్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్

న్యూఢిల్లీ,జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతమవడానికి కోట్లమంది భారతీయులే కారణమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రజలు ఎక్కువగా తమంతతాముగా పాల్గొన్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, కానీ వాటిని చూసి మనమెప్పుడూ పారిపోలేదు. ధైర్యంగా ముందుకు సాగుతున్నాం, వాటిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. వెయ్యి మంది మహాత్మాగాంధీలు, లక్ష మంది నరేంద్రమోదీలు, అన్ని రాష్ట్రాల సీఎంలు,

ప్రభుత్వాలు వచ్చినా.. స్వచ్ఛ్ఇండియా సాకారం కాలేకపోయేది. కానీ కోట్ల మంది భారతీయుల వల్ల అది సాధ్యపడిందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ ఉద్యమం వల్ల సమాజంలో సానుకూలమైన పోటీ వాతావరణం నెలకొందని అంటూ అది స్వచ్ఛ ర్యాంకులను చూస్తే తెలుస్తోంది. ఈ ఉద్యమం కోసం ప్రజలు ఎంత కృషి చేశారో అర్థమవుతోంది. దేశమంతా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని స్వాగతించింది. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నేడు ఇది సామాన్యుడి ప్రచార కార్యక్రమని మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కల సాకారం కావడానికి వెయ్యి మంది మహాత్మా గాంధీలు, లక్ష మంది నరేంద్ర మోదీలు సరిపోరని, ఇది ప్రజా ఉద్యమమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, అంతమాత్రాన మనం వాటి నుంచి దూరంగా పారిపోమని మోదీ స్పష్టంచేశారు. సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి, వాటిని అధిగమిస్తామని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల ఓ సానుకూల పోటీ దేశంలో నెలకొని ఉన్నదని చెప్పారు. కొందరు ఇప్పటికీ స్వచ్ఛభారత్ ను హేళన చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ వాపోయారు. స్వచ్ఛ భారత్ ప్రభుత్వ కల కాదు? దేశ ప్రజల కల కావాలన్నారు. తనకు పూర్తి విశ్వాసం ఉందని.. అనుకున్నది సాధిస్తామన్నారు. మహిళలకు ఉన్నంత సంస్కారం పురుషులకు లేకుండా పోతుందని.. బహిర్భూమి విషయంలో పురుషుల ప్రవర్తనే దీనికి నిదర్శనమన్నారు. స్వచ్ఛతను సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. స్వచ్ఛతకు ర్యాంకులు కేటాయించడం వల్ల సంస్థలు పోటీ పడి మరీ పరిసరాల పరిశుభ్రత కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌ను ప్రారంభించినపుడు చాలా మంది విమర్శించారు. ఇప్పుడు దాని ఫలితాలు ఏంటో స్పష్టంగా కనిపిస్తున్నాయి అని మోదీ అన్నారు. ఈ మిషన్‌లో మీడియా పాత్రను కూడా ఈ సందర్భంగా మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముందు గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పించారు.

# ఎవరికి అధికారం ?

జమ్ము:జమ్మూ కాశ్మీర్ లో భారీ పోలింగ్ జరిగింది. ఈసారి మూడు విడతలుగా ఎన్నికలు జరిగితే ప్రతీ విడతలోనూ అరవై అయిదు శాతానికి పైగా పోలింగ్ నమోదు అయింది. అంటే సగటున 65 శాతం పైగా పోలింగ్ రేటు ఉంది అన్న మాట.ఇది గతానికంటే కూడా భిన్నమైనదే. కాశ్మీర్ లో ఈసారి ప్రజలు ఉత్సాహంలో పోలింగ్ లో పాలు పంచుకున్నారు. ఎక్కువగా యువత కూడా ఓట్లు వేసింది. అంతే కాదు ప్రతీ పోలింగ్ బూత్ లో చూస్తే కనుక ఓటర్లతో పూర్తిగా నిండిపోయింది.ఈ నేపథ్యంలో కాశ్మీర్ లో ఇది భారీ మార్పు గానే చూస్తున్నారు. ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ బూతులకు రావడం అన్నది ప్రజాస్వామ్యానికి దక్కిన తొలి విజయం అని అంటున్నారు. గతంలో తుపాకీ తూటాల మధ్య పోలింగ్ ని మమ అనిపించారు.కేవలం పదిహేను శాతం దాకా పోలింగ్ అయ్యేది. దాంతోనే అధికారంలోకి పార్టీలు వచ్చేవి. కానీ ఈసారి అలా కాదు ఉవ్వెత్తిన ఉత్సాహం కనిపిస్తోంది. మహిళలు బాగా పోలింగ్ బూతుల వద్ద సందడి చేశారు. అన్ని వర్గాల ప్రజలు పోలింగ్ వైపు పరుగులు తీశారు. అలా కనుక చూసుకుంటే వారి బాడీ లాంగ్వేజ్ కూడా ఈసారి కొత్తగా ఉంది అని ఎన్నికల సిబ్బంది చెబుతున్నారు.ఇక రాజకీయ పార్టీలు కూడా ఓటర్లలో ఆసక్తిని పెంచాయి. పెద్ద ఎత్తున చేసిన ప్రచారం వల్ల కూడా పోలింగ్ శాతం పెరిగింది అని చెప్పాల్సి ఉంది. రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్ బీజేపీ అలాగే మరో రెండు ప్రాంతీయ పార్టీలు నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ వంటివి ఈ ఎన్నికల్లో పోటీ పడుతున్నాయి. ఎన్సీపీ ప్లస్ కాంగ్రెస్ కూటమిగా ఉన్నాయి. పీడీపీ వేరేగా పోటీ చేస్తోంది.బీజేపీది ఒంటరి పోరాటంగా ఉంది. బీజేపీకి జమ్మూలో బలం ఉంది. అక్కడ ఉన్న 43 సీట్లను ఆ పార్టీ నమ్ముకుంది. కాశ్మీర్ లోయలో ఎన్సీపీదే ఆధిపత్యంగా ఉంది. ఇక జమ్మూలో బీజేపీ కాంగ్రెస్ ల మధ్య ముఖాముఖీ పోరు సాగుతోంది.ఈసారి 370 ఆర్టికల్ రద్దు మీద జనాలు తీర్పు ఎలా ఉంటుంది అన్నది చర్చగా ఉంది. అలాగే కాశ్మీర్ కి స్వయం ప్రతిపత్తి అవసరమా కాదా అన్నది కూడా చర్చనీయాంశం. అలాగే అనేక దశాబ్దాలుగా ఉగ్రవాద కోరలలో చిక్కుకున్న కాశ్మీర్ లో ఇపుడిపుడే అభివృద్ధి వైపుగా జనాలు మొగ్గు చూపిస్తున్నారు.దాంతో అభివృద్ధికి ఓటు పడితే అది ఏ పార్టీని అధికారంలోకి తెస్తుంది అన్నది కూడా చర్చగా ఉంది. పైకి అన్ని పార్టీలలో ధీమా ఉన్నా ఓటర్ల నాడి తెలియక అందరూ తికమక పడుతున్నారు. బీజేపీ గెలిస్తే చరిత్ర తిరగరాయాలని చూస్తోంది.అలాగే కాంగ్రెస్ ఎన్సీపీ కూటమి ప్రభుత్వం వస్తుందని భావిస్తోంది. పీడీపీ తన సీట్లను కూటమికి మద్దతు ఇచ్చి ఆ ప్రభుత్వంలో చేరాలని అనుకుంటోంది. మొత్తానికి ఈసారి ఇండిపెండెంట్లు చిన్న పార్టీలు కూడా సత్తా చూపుతాయని భావిస్తున్న క్రమంలో వారి మద్దతు తీసుకుని అధికారంలోకి రావాలని బీజేపీ చూస్తోంది. ఈ నెల 8న కాశ్మీర్ ఫలితాలు వస్తాయి. ఇక అక్టోబర్ 5న హర్యానా ఎన్నికలు ఉన్నాయి. ఆ రోజు రాత్రి నుంచి ఎగ్జిట్ పోల్స్ వస్తాయి. దాంట్లో కాశ్మీర్ లో ఎవరిది విజ యం అన్నది ఒక స్పష్టత వస్తుంది. చూడాలి మరి కాశ్మీర్ ఎవరి పరం అవుతుందో.

# హర్యానా ఎన్నికల్లో ఆయన ప్రభావం ఎవరికి లాభం?



హర్యానా:హర్యానా మహాభారతంలో కురుక్షేత్ర యుద్ధం, మొఘలుల పాలనకు నాంది, ముగింపు పలికిన పానిపట్టు యుద్ధాలు జరిగిన నేల. పురాణేతిహాసాలు, చరిత్ర పేజీల్లోనే కాదు, వర్తమానంలో కుస్తీ పట్టుతో మట్టికరిపించే మల్లయోధులను దేశానికి అందిస్తున్న ప్రాంతం. ఇప్పుడు అక్కడ ఎన్నికల యుద్ధం జరుగుతోంది. జాతీయ పార్టీలు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ , ఆమ్ ఆద్మీ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ తో పాటు ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ , జన్‌నాయక్ జనతా పార్టీ , ఆజాద్ సమాజ్ పార్టీ వంటి ప్రాంతీయ పార్టీలు తలపడుతున్న ఈ సమరంలో రాజకీయ పార్టీలతో పాటు వివాదాస్పద 'దేరా సచ్చా సౌదా' అధినేత గుర్మీత్ రామ్ రహీం సింగ్ వంటి మతగురువుల ప్రభావం కూడా ఈ రాష్ట్రంలో ఎక్కువగా ఉంది. గత రెండేళ్ల వ్యవధిలో 10 పర్యాయాలు 'పెరోల్'పై బయటికొచ్చిన దేరా బాబా సరిగ్గా ఇప్పుడు పోలింగ్‌కు మూడ్రోజుల ముందు పెరోల్‌పై విడుదల కావడం చర్చనీయాంశంగా మారింది. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఎలాగైనా సరే మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని చూస్తుంటే.. హిమాచల్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల తరహాలో హామీల వర్షం కురిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఈసారి గెలుపు తమదేనన్న ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ రెండు ప్రధాన పార్టీలకు ధీటుగా.. ఢిల్లీ, పంజాబ్‌లో ఇప్పటికే పాగా వేసిన ఆమ్ ఆద్మీ పార్టీ .. ఆ రెండు రాష్ట్రాల మధ్యలో ఉన్న హర్యానాలోనూ జెండా పాతాలని ప్రయత్నిస్తోంది. ఇతర పార్టీలు సైతం వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలిచి, ఫలితాల్లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ దక్కనిపక్షంలో ప్రభుత్వ ఏర్పాటులో 'కింగ్ మేకర్' అవతారం ఎత్తాలని ఇతర పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఇలా మొత్తంగా హర్యానాలో రాజకీయ సమరం ఆసక్తికరంగా మారింది.

జాట్, నాన్–జాట్‌గా చీలిన రాష్ట్రం

భాష ప్రాతిపదికన ప్రత్యేక రాష్ట్రం పంజాబీలు చేసిన పోరాటం ఫలితంగా 1966లో నాటి అవిభాజ్య పంజాబ్ రాష్ట్రం నుంచి హిమాచల్ ప్రదేశ్, హర్యానా ఏర్పడ్డాయి. ఆనాటి నుంచి రాష్ట్ర రాజకీయాల్లో 'జాట్' సామాజికవర్గం ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తోంది. తొలినాళ్లలో దేవీలాల్, ఆ తర్వాత చౌతాలా, హుడా కుటుంబాలు రాష్ట్ర రాజకీయాలను శాసించాయి. రాష్ట్రంలో ఎక్కువ మొత్తంలో వ్యవసాయ భూములు కల్గిన 'జాట్' సామాజిక వర్గం ప్రజలు సంఖ్యాబలం ప్రకారం చూస్తే ఓబీసీ (%బాదీజ%ల కంటే తక్కువే. అయినప్పటికీ రాజకీయాలు, క్రీడలు, వ్యాపారాలు సహా అనేక ఇతర రంగాల్లో వారి పట్టు గణనీయంగా ఉంది. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ జాటేతర నేత మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రిగా చేసే వరకు ఈ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే జాట్ వర్గం నేతలే ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చరిత్ర ఉంది. ఈసారి జాట్లు బీజేపీ పట్ల తీవ్రమైన వ్యతిరేకతను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ వెంట నడుస్తున్నారు. ఒలింపిక్స్ వంటి క్రీడల్లో భారతదేశానికి ప్రాతినిథ్యం వహించిన వినేశ్ ఫోగట్ వంటి క్రీడాకారులు సైతం ఆ పార్టీలో చేరి క్రియాశీలంగా వ్యవహరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో జాట్ వర్గం ఓట్లతో పాటు దళితుల ఓట్లను లెక్కేసుకుంటూ తమ గెలుపు సునాయాసం అన్న భావనలో కాంగ్రెస్ వర్గాలున్నాయి. అయితే ఓబీసీ, దళిత వర్గాల్లో ఏదో ఒక వర్గం మద్దతు లేకుండా కేవలం జాట్ల ఓట్లతోనే గట్టెక్కే పరిస్థితి లేదు.దశాబ్దాలుగా రాజకీయాల్లో జాట్ల ఆధిపత్యంతో అవకాశాలు దక్కించుకోలేకపోయిన అనేక ఓబీసీ కులాల ఓటర్లు బీజేపీ కారణంగా గత పదేళ్లలో ప్రభావవంతమైన శక్తిగా ఎదిగారు. జాటేతర వర్గాల మద్దతుతోనే బీజేపీ గత రెండు పర్యాయాలు గెలుపొందింది అనడంలో ఎవరికీ ఎలాంటి సందేహం లేదు. అయితే ఈ సారి జాటేతర వర్గం ఓటర్లు ఒకేవైపు నిలుస్తారా లేక వివిధ పార్టీల మధ్య చీలిపోతారా అన్నదే ఈ రాష్ట్రంలో బీజేపీ భవిష్యత్తును నిర్ణయించనుంది. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న అగ్నిపథ్ స్కీమ్, ఉద్యోగుల పాత పెన్షన్ విధానం, నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాలు, వృద్ధాప్య పెన్షన్లు, మహిళలకు ప్రతి నెలా ఆర్థిక సహాయం, శాంతిభద్రతల సమస్య వంటివి ఎన్నికల్లో ప్రభావం చూపే అంశాలుగా మారాయి.


ఆ పార్టీలు వ్యతిరేక ఓటును చీల్చేనా?

జాట్ వర్గం నేతల చేతుల్లో ఉన్న ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ జన్‌నాయక్ జనతా పార్టీ (%జీజ్రీ%)లు.. జాట్–దళిత కాంబినేషన్‌తో చెరొక దళిత–బహుజన పార్టీలతో జతకట్టాయి. ఐఎన్ఎల్డీ–బీఎస్పీ జతకట్టగా, జేజేపీ–ఏఎస్పీ కలిసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ సైతం 'జాట్–దళిత–మైనారిటీ' కాంబినేషన్‌తో అధికారం చేజిక్కించుకునే ప్రయత్నం చేస్తోంది. దీంతో ప్రాంతీయ పార్టీలు ఏర్పాటు చేసుకున్న రెండు వేర్వేరు కూటములు జాట్–దళిత ఓట్ల తీసుకొచ్చే చీలిక కాంగ్రెస్ పార్టీకే నష్టం కల్గిస్తుంది. వీటికి తోడు గత ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయిన ఆమ్ ఆద్మీ పార్టీ సైతం విపక్ష కూటమి నుంచి దూరం జరిగి ఒంటరిగానే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుండడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఎంతో కొంత చీలే అవకాశం కనిపిస్తోంది.ఒకవేళ ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగా ఉంటే మాత్రం ఓటర్లు ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే బలమైన పార్టీకే ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఆ లెక్కన కాంగ్రెస్ పార్టీయే బలమైన ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. పైగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు కాంగ్రెస్ అన్ని ప్రయత్నాలూ చేస్తోంది. ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా సహా అనేక మంది హర్యానా ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. హామీల వర్షం కురిపిస్తూ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లన్నింటినీ గంపగుత్తగా తమ ఖాతాలో వేసుకోవాలని చూస్తున్నారు.

ఓబీసీ ఓట్లపై కమలదళం గురి

జాట్లు, జాటేతర వర్గాలుగా చీలిపోయిన స్థితిలో ఉన్న రాష్ట్రంలో అధిక సంఖ్యాకులుగా ఉన్న ఓబీసీ ఓట్లే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. ఈ మధ్యనే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీకి ఆనుకుని ఉన్న దక్షిణ హర్యానాలోని గురుగ్రాం, ఫరీదాబాద్, భివానీ–మహంద్రగఢ్ లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీ గెలుపొందింది. ఈ మూడు స్థానాల పరిధిలో 27 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలకు, అసెంబ్లీ ఎన్నికలకు ప్రాధాన్యతలు మారిపోతుంటాయి. ఈ పరిస్థితుల్లో దక్షిణ హర్యానాలో పట్టు నిలబెట్టుకోవడంతో పాటు గత ఎన్నికల్లో పేలవమైన ప్రదర్శన కనబర్చిన ఇతర ప్రాంతాలపై బీజేపీ దృష్టి పెట్టింది. అన్ని ప్రాంతాల్లోనూ గణనీయమైన సంఖ్యలో ఉన్న ఓబీసీలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగానే గత ఏడాది మనోహర్ లాల్ ఖట్టర్‌ను తప్పించి ఓబీసీ వర్గాల్లో ఆదరణ ఉన్న నేత నయాబ్ సింగ్ సైనీకి ముఖ్యమంత్రి పీఠం అప్పగించింది.మరోవైపు అత్యాచారం, హత్య వంటి కేసుల్లో దోషిగా తేలి జైలు శిక్ష అనుభవిస్తున్న దేరా బాబా ప్రభావం ఇప్పటికీ ఆ రాష్ట్రంలో చాలా నియోజకవర్గాలపై ఉంది. లోక్‌సభ ఎన్నికల సమయంలో దేరా బాబాను పెరోల్ మీద విడుదల చేయడం ద్వారా ఆయన అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసిన బీజేపీ, అసెంబ్లీ ఎన్నికలకు మూడు రోజుల ముందు విడుదల చేయడం ద్వారా ఈ ఎన్నికల్లోనూ లబ్ధి పొందాలని చూస్తోంది. అందుకే దేరా బాబాకు పెరోల్ ఇవ్వడంపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖలు రాసింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఆధిపత్యాన్ని సవాల్ చేసిన కాంగ్రెస్, ఈ ఎన్నికల్లో గెలిచి మరో రాష్ట్రాన్ని తమ ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన ఈ ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందన్నది అక్టోబర్ 8న తేలిపోనుంది.

# ఇంకెంతకాలం పర్యావరణ విధ్వంసం



హైదరాబాద్,ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేశాయి. ఖరీఫ్ సీజనులో వ్యవసాయం సాగేందుకు వీలుగా సమతుల్య వానలు పడాల్సి ఉండగా దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. గతేడాదితో పోలిస్తే ఈ యేడు వర్షాలు అధికంగానే కురిసాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా ఎక్కడా వాననీటి నిల్వలజాడ కానరావడం లేదు. జలశక్తి అభియాన్ పేరుతో అధికారులు పర్యటనలు చేస్తున్నా ఎక్కడా వాటి ఫలితాలు కానరావడం లేదు. నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ది లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. దీనికితోడు ఇటీవల వరదలు దేశవ్యాప్తగా అతలాకుతలం చేశాయి. అయినా వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తాయి. కేళ వయనాడ్ అతలాకుతలం అయ్యింది. బీహార్ రాజధాని పాట్నా కూడా వరదనీటిలో మునిగిపోయింది. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకావం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. ప్రధానంగా ఇటీవల సాయంత్రం కురుస్తున్న వర్షాలతో హైదరాబాద్ నగరవాసులు వణికి పోతున్నారు. క్యూములోనింబస్ మేఘాలతో పలు ప్రాంతాల్లో కుండపోత వాన కురిసిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కేవలం గంట పాటు కురిసిన భారీవర్షానికే రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా వరదనీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడడం ఇప్పుడు పట్టణవాసులకు షరా మామూలయ్యింది. క్యుములోనింబస్ మేఘాలకు తోడు ఉపరిత ఆవర్తనం కారణంగా దేశవ్యాప్తంగా జోరు వానలు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోనే చూసుకుంటే రాయలసీమ, నెల్లూరు తీవ్ర వర్షాభావం ఎదుర్కొంటున్నాయి. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్థవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రాను రాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణ వేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. మితిమీరిన గనుల, క్వారీల తవ్వకాలు, అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జల విపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ ఎలాంటి చర్యలూ నేటికీ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాల గురించి చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో జనజీవనం అస్తవ్యస్త మవుతోంది. లక్షలాది మందిని సహాయ శిబిరాలకు తరలించాల్సి వస్తోంది. ఇటీవల ఎపి, తెలంగాణలో బుడమేరు, మున్నేరు మునగడంతో నష్టం అపారంగా జరిగింది. కొన్ని రోజుల పాటు విజయవాడ, ఖమ్మం ప్రాంతాలు జలదిగ్బంధం నుంచి బయటపడలేదు. లక్షలాది ఎకరాల్లో పంటలకు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు అపార నష్టం వాటిల్లింది. ఆర్థిక నగరం ముంబయి ఈ నెల రోజుల్లో మూడు తడవలు ముంపునకు గురైంది. ఉత్తరాఖండ్‌లో నదులు పొంగి పొర్లాయి. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వానలకు గోదావరి ఉప్పొంగి మన దగ్గర ఉభయ గోదావరి జిల్లాల్లోని లంక, ఏజెన్సీ గ్రామాలు నీటి ముంపునకు గురయ్యాయి.

# హైడ్రాకు మరిన్ని అధికారాలు

హైదరాబాద్, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ హైడ్రాకు హై పవర్స్ వచ్చాయి. హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇకపై హైడ్రాకు ప్రత్యేక చట్టం కల్పించారు. మున్సిపల్ చట్టంలో 374 – బీ సెక్షన్ చేరుస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను కేబినెట్ ఆమోదం తెలపడంతో ఫైల్‌ను రాజ్ భవన్‌కు పంపింది. ఈ ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. గవర్నర్ వ్యక్తం చేసిన పలు సందేహాలకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ వివరణ ఇచ్చారు. ప్రభుత్వ వివరణలతో సంతృప్తి చెందిన గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్ ÷ల్‌పై సంతకం చేశారు. దీన్ని రాజ్ భవన్ వర్గాలు అధికారికంగా వెల్లడించాయి. జీహెచ్ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఓఆర్ఆర్ పరిధి వరకు ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు పరిరక్షిస్తూ సర్వాధికారాలు ఇచ్చేలా చట్టం రూపొందించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, వాల్టాయాలోని అధికారాలు హైడ్రాకు బదలాయించారు. కాగా మూసీ సుందరీకరణలో మరో అడుగుపడింది. డ్రోన్ సర్వే ద్వారా గుర్తించిన నదీ గర్భం (రివర్ బెడ్)లో ఉన్న ఇళ్ల కూల్చివేత మొదలైంది. స్వచ్ఛందంగా తరలివెళ్లినవారి నివాసాలను తొలగిస్తున్నారు. వీరికి డబుల్‌బెడ్ రూం ఇళ్ల తాళాలు అప్పగించాకనే.. మూసీలో ఖాళీ చేసిన ఇళ్లను పడగొడుతున్నారు. ప్రజలు నివసిస్తున్న వాటి జోలికి వెళ్లడం లేదు. మంగళవారం రెవెన్యూ అధికారులు, పోలీసుల పర్యవేక్షణలో హైదరాబాద్‌లోని నాంపల్లి, సైదాబాద్, హిమాయత్‌నగర్ మండలాల పరిధి శంకర్‌నగర్, వినాయక వీధిలో ఇళ్ల కూల్చివేత చేపట్టారు. ఈ ప్రాంతాల్లో 333 నిర్మాణాలుండగా 300 ఇళ్లకు రివర్ బెడ్ మార్కింగ్ పెట్టారు. 83 ఇళ్లను పడగొట్టినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఎక్కువగా రేకుల షెడ్లు ఉన్నాయి. ఇరుకు గల్లీల్లో ఉండడంతో పొ÷–లకెయిన్లు లేకుండా కూలీలను ఏర్పాటు చేసి నెమ్మదిగా పడగొడుతున్నారు. ఇంటి సామగ్రిని తీసుకెళ్లేందుకు నిర్వాసితులకు అవకాశం కల్పించారు.వస్తువుల తరలింపునకు ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచారు. నిర్వాసితులను మలక్‌పేట్‌లోని పిల్లి గుడిసెలు, ఉప్పల్‌లోని ప్రతాప సింగారంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయానికి తరలిస్తున్నారు. కాగా, శంకర్‌నగర్‌లో కొందరు నిరసన వ్యక్తం చేశారు. చిన్న డబుల్ బెడ్ రూంలలో పెద్ద కుటుంబాలు ఎలా ఉంటాయని వాపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయగా పోలీసులు సముదాయించారు. మూసీతో తలెత్తే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చాలామంది ఖాళీ చేసేందుకు ముందుకొస్తున్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న కుటుంబాలు సంతోషంగా వెళ్తుండగా, 6 నుంచి 10 మంది ఉన్నవారు భావోద్వేగానికి గురవుతున్నారు. శనివారం నుంచి 148 మంది వెళ్లినట్లు హైదరాబాద్ ఆర్డీవో మహిపాల్ తెలిపారు. నాంపల్లి నుంచి జియాగూడలోని డబుల్ బెడ్‌రూంలకు 24 మందిని తరలించినట్లు చెప్పారు. మూసీ సుందీకరణ ప్రాజెక్టులో.. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో డ్రోన్ సర్వే ద్వారా 2,166 నిర్మాణాలను గుర్తించారు. 1,478 ఇళ్లకు రివర్ బెడ్ మార్కింగ్ వేశారు. హైదరాబాద్ జిల్లాలో 1,595 నిర్మాణాలకు గాను 1,333కు మార్కింగ్ పెట్టారు. అధికారులు కౌన్సెలింగ్ ఇస్తూ డబుల్ బెడ్‌రూమ్‌లకు తరలించే చర్యలు తీసుకుంటున్నారు. నిర్వాసితుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు మూసీ ఇబ్బందులు తీరినట్లేనని భావిస్తుండగా.. మరికొందరు తమకు తీరని అన్యాయం చేస్తున్నారని విలపిస్తున్నారు. 30, 40 గజాల్లో ఉంటున్నవారికి, 100–150 గజాల్లో రూ.లక్షలతో ఇల్లు కట్టుకున్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళ్లినవారిలో కొందరు సౌకర్యాలు లేవని ఆరోపిస్తున్నారు. అప్పటికే ఆ ఇళ్లలో ఉన్నవారు సహకరించడం లేదని.. ఈ సమస్య నివారణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు అధికారులు చెప్పారు. మూసీ నిర్వాసితుల సమస్యలు తెలుసుకునేందుకు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు.

# బతుకమ్మ సంబరాలు

నిజామాబాద్,తెలంగాణలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉదయమే సందడి మొదలయ్యింది. ఊరూవాడా బతుకమ్మలను పేర్చి పూజలు నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమమగా నేడు ప్రారంభం అయ్యింది. దీనినే ఎంగిలిపూలబతుకమ్మ అని కూడా పలుచోట్ల పిలుస్తారు. గురువారం నుంచి 9 రోజులపాటు 9 నైవేద్యాలతో ఈ బతుకమ్మ సందడి నెలకొంటుంది. 9 రోజులపాటు రోజుకు ఒక రకమైన నైవేద్యాన్ని బతుకమ్మకు సమర్పిస్తారు. మొక్కజన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు తొమ్మిది రోజులు బతుకమ్మకు నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువకులు, యువతులు పాల్గొంటారు. కానీ చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ నాడు మాత్రం నైవేద్యాన్ని మహిళలే తయారుచేస్తారు. 1. ఎంగిలి పూల బతుకమ్మ, 2. అటుకుల బతుకమ్మ, 3. ముద్దపప్పు బతుకమ్మ, 4. నానే బియ్యం బతుకమ్మ, 5. అట్ల బతుకమ్మ, 6. అలిగిన బతుకమ్మ, 7. వేపకాయల బతుకమ్మ, 8. వెన్నముద్దల బతుకమ్మ, 9. సద్దుల బతుకమ్మ, తొమ్మిది రోజులపాటు బతుకమ్మను పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు చెరువులో నిమజ్జనం చేస్తారు.

# ఎవరి బలం ఎంతంటే..

టెల్ అవీవ్:జనాభా పరంగా అతి చిన్నదేశమైన ఇజ్రాయెల్ తనకంటే ఎన్నోరెట్లు ఎక్కువ జనాభా కలిగిన పెద్ద దేశం ఇరాన్ తో యుద్ధానికి సిద్ధపడింది. అసలు ఇరాన్, ఇజ్రాయెల్ దగ్గర ఉన్న సైనిక, ఆయుధ సంపద ఎంత ఉందో ఈ ఆర్టికల్ లో తెలుసుకోవచ్చు. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నింటి చూపు ఆ రెండు దేశాల మీదే ఉన్నాయి. నువ్వు పది ప్రయోగిస్తే..నేను 100 ప్రయోగిస్తానంటూ..రెండు దేశాలు ఎక్కడ తగ్గకుండా రెచ్చిపోతున్నాయి. దీంతో రెండు దేశాల్లోని ప్రజలు ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియక ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. ఒక పక్క రష్యా– ఉక్రెయిన్ మధ్య యుద్ధం చాలాకాలంగా కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలయ్యింది. ఇంతకాలం రెండు దేశాల మధ్య శత్రుత్వం ఎంత ఉన్నా.. ఒకదానిపై ఒకటి దాడులు చేసుకోలేదు. కానీ, ఇప్పుడు ఇజ్రాయెల్ పై ప్రత్యక్షంగా దాడికి దిగింది ఇరాన్. దీంతో ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు తెగబడుతున్నాయి. అంతే కాకుండా అమెరికా ఇజ్రాయెల్ కు మద్దతుగా రంగంలోకి దిగింది. దీంతో ఇప్పుడు ఇజ్రాయెల్ కనుక ఇరాన్ పై ప్రతీకార దాడికి దిగిపోయింది.యుద్ధం అంటే మాటలు కాదు కదా. ప్రపంచ యుద్ధం మాట పక్కన పెడితే, ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ప్రత్యక్షంగా యుద్ధ మొదలయినప్పటి నుంచి కూడా.. ఎవరిదీ పై చేయి అవుతుంది అనేది అల్‌మోస్ట్ అందరికీ తెలిసిపోయింది.

# హైకమాండ్ ముందు గులాములేనా



న్యూఢిల్లీ,కాంగ్రెస్ హైకమాండ్ తన పాత విధానాలు వదులు కోవడం లేదు. ఇంకా ఫ్యూడల్ విధానాలు కొనసాగిస్తోంది. రాష్ట్రాల సిఎంలు సామంత రాజుల్లా ఢిల్లీ చుట్టూ పరుగెత్తాల్సి వస్తోంది. నెలలో కనీసం ఓ రెండుసార్లయినా హైకమాండ్‌ను కలవాల్సిందే. పాలనలో స్వంతంగా నిర్ణయాలు తీసుకోలేని దుస్థితి ఏర్పడింది. ఏ పని చేపట్టాలన్న అనుమతి కోసం ఢిల్లీ వెళ్లాల్సి రావడం దారుణం కాక మరోటి కాదు. ఫోన్లు అందుబాటులో ఉన్నా నేరుగా కలవాల్సిందే. దీంతో పాలనపై సక్రమంగా దృష్టి సారించే అవకాశం రావడం లేదు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైకమాండ్ హఠాత్తుగా ఢిల్లీకి పిలిపించుకుంది. ఓ వైపు కూల్చివేతల విషయంలో హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సమయంలో హైకమాండ్ పిలవడంతో అందరూ ఏదో ఉందని అనుకుంటున్నారు. కానీ రేవంత్ రెడ్డిని హైకమాండ్ ఎందుకు పిలిపించిందన్న దానిపై స్పష్టత లేదు. ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్లో నాలుగింటిని భర్తీ చేయాలని రేవంత్ చాలా కాలంగా విజ్ఞప్తి చేస్తున్నారు.తన చాయిస్ గా పేర్లు కూడా ప్రకటించారు. కానీ హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు. పార్టీ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు పీసీసీ చీఫ్ ను మాత్రం నియమించారు. రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేసిన తర్వాత కూల్చివేతల అంశంపై తీవ్ర వ్యతిరేక ప్రచారం జరుగుతోంది. ఒక్క ప్రైవేటు ఆస్తిని కూల్చకపోయినా..ప్రభుత్వ, చెరువుల భూముల్లో ఉన్న వాటినే కూలుస్తున్నా వ్యతిరేకత కనిపిస్తోంది. మొదట ఫామ్ హౌస్‌లు.. నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చినప్పుడు అందరూ అభినందించారు. కానీకబ్జాలు చేసిన కట్టి సామాన్యులకు అమ్మేసిన ఇళ్లను కూల్చివేస్తున్నప్పుడు వ్యతిరేకత వచ్చింది. ఆ కూల్చివేసిన ఇళ్లకు ప్రభుత్వ సంస్థలే అనుమతులు, రిజిస్ట్రేషన్లు చేయడమే దీనికి కారణం. ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసి.. ప్రభుత్వమే కూల్చివేస్తే ఎట్లా అన్న విమర్శలు వచ్చాయి. హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో కూల్చివేతలపై జోరు తగ్గించాలని సలహా ఇచ్చేందుకు హైకమాండ్ పిలిపించిందని అంటున్నారు. రేవంత్ రెడ్డి దూకుడు పార్టీకి నష్టం చేస్తుందని సీనియర్ నేతలు ఫిర్యాదు చేశారన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డికి మొదటి నుంచి హైకమాండ్ ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం లేదు. సీఎం పదవి ఇచ్చినా సీనియర్లకూ ప్రాధాన్యం ఇస్తున్నారు. చాలా అంశాల్లో నాన్చి నాన్చి నిర్ణయాలు చెబుతున్నారు. పదే పదే ఢిల్లీకి పిలిపిస్తున్నారు. ఈ పరిణామాలతో పాటు మంత్రి పదవుల భర్తీ విషయంలో రేవంత్ మాటలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. కీలక శాఖలకు మంత్రులు లేకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని విస్తరణకు అనుమతి ఇవ్వాలని అడిగినా ప్రయోజనం లేకపోయింది. ఈ పరిణామాలతో రేవంత్ రెడ్డి కూడా అసంతృప్తికి గురవుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుత పరిణామాలతో రేవంత్ దూకుడు ఇక తగ్గుతుందా అన్న ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో ప్రారంభమయింది. కానీ రేవంత్ వర్గీయులు మాత్రం.. సోషల్ మీడియాలో చేసే ప్రచారానికి.. ఢిల్లీలో జరిగే దానికి చాలా తేడా ఉంటుందని అంటున్నారు. ముందు ముందు హైకమాండ్ .. రేవంత్ కు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత కల్పిస్తారని అంటున్నారు. మొత్తంగా తెలంగాణ పర్యటన తర్వాత రేవంత్ తీసుకోబోయే నిర్ణయాల్లో ఉండే మార్పును బట్టి హైకమాండ్ నుంచి ఆయనకు ఎలాంటి సందేశం వచ్చిందన్నదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కూతురికి పెళ్లి చేసిన జగ్గీ వాసుదేవ్.. ఇతరులను..

మద్రాస్: ఈశా యోగా కేంద్ర నిర్వాహకుడు ప్రముఖ యోగా గురువుగా పేరున్న జగ్గీ వాసుదేవ్ కు సంబంధించి మద్రాస్ హైకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక కేసు విచారణ సందర్భంగా చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. కొత్త చర్చకు తెర తీశాయి. యోగా నేర్చుకోవటం కోసం ఈశా ఫౌండేషన్‌కు చెందిన తమ ఇద్దరు అమ్మాయిలు ఇప్పుడు అక్కడే ఉంటున్నారని.. ఇంటికి రాలేమని చెప్పడంతో పాటు.. ఇంటికి రావాలని బలవంతం చేస్తే చనిపోయే వరకు తాము నిరాహారదీక్ష చెబుతున్నట్లు ఇద్దరు అమ్మాయిల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.ఈ సందర్భంగా ఇద్దరు అమ్మాయిలను హైకోర్టు ఎదుట హాజరుపరిచారు. కోయంబత్తూరు వ్యవసాయ వర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ కామరాజ్ మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో తమ ఇద్దరు కుమార్తెలు గీత.. లతలు ఈశా యోగా కేంద్రానికి యోగా నేర్చుకోవటానికి వెళ్లి.. అక్కడే ఉండిపోయారని పేర్కొన్నారు. ఈ అంశంపై ఇద్దరు ఆడపిల్లల తల్లిదండ్రులు ఇప్పటికే హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా.. మద్రాసు హైకోర్టు స్పందించింది. కోయంబత్తూరు న్యాయమూర్తిని పరిశీలించి నివేదిక దాఖలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సమయంలో తమను మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం ద్వారా పిటిషనర్ కుమార్తెలు సివిల్ కేసు వేశారు. దీంతో మానసికంగా భార్య తీవ్ర ప్రభావానికి గురైనట్లు తెలుస్తోంది. తమ కుమార్తెల్ని గదిలోనిర్బంధించి చిత్రహింసలకు గురిచేసేలా తెలుస్తోందన్న ఆయన మాటలకు.. ఆయన ఇద్దరు కుమార్తెలు స్పందించారు. ఈశా యోగా కేంద్రానికి వ్యతిరేకంగా ఎలాంటి ఆందోళనలు చేయకూడదని.. అలా చేస్తే చనిపోయే వరకు నిరాహారదీక్ష చేపడతానని తన రెండో కుమార్తె తెలిపినట్లుగా కోర్టుకు విన్నవించుకున్నారు.ఈశా కేంద్రం నుంచి బయటకు వస్తే వారిని ఇబ్బంది పెట్టమని..వారి ప్రైవసీని కాపాడతామని తమ కుమార్తెలను తమకు అప్పగించాలని రిటైర్డు ప్రొఫెసర్ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసు తాజాగా




జస్టిస్ సుబ్రమణియన్.. జస్టిస్ శివజ్ఞానం ఎదుట సోమవారం విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ఇద్దరు కుమార్తెలను కోర్టు ఎదుట హాజరుపరిచారు. వారిద్దరినీ కోర్టు విచారించింది.జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు పెళ్లి చేసిన ఫోటోను చూసిన కోర్టు.. ఇతరుల పిల్లలను ఎందుకు సన్యాసిలుగా మార్చాలని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఈ కేసులో తాము ఎవరికీ వ్యతిరేకం కాదని.. ఎవరికీ అనుకూలంగా లేమని తెలిపిన న్యాయమూర్తులు.. ఈ అంశంలో పలు అనుమానాలుఉన్నాయని పేర్కొన్నారు. ఈశా యోగా కేంద్రంపై ఇప్పటివరకు ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి? వాటి వివరాలను దాఖలు చేయాలి? అంటూ పోలీసులకు ఉత్వర్వులు జారీ చేశారు.కోర్టు నేపథ్యంలో కోవై జిల్లా ఎస్పీ కార్తికేయన్.. ఇతర అధికారుల టీం ఈశా మంగళవారం తనిఖీలు చేసింది. ఇప్పటివరకు యోగా బస చేసిన వారి వివరాలు.. అందులో మహిళలు.. ఫారినర్లు ఎంత మంది ఉన్నారు? కనిపించకుండా పోయిన వారు? చనిపోయిన వారికి సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. జగ్గీ వాసుదేవ్ పై మద్రాస్ హైకోర్టు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి.


# పట్టభద్రుల ఎన్నికల బరిలోకి వైసీపీ ?

అమరావతి,ఏపీలో మరిన్ని ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. ఏపీలో ఉభయ గోదావరి, అలాగే గుంటూరు, క్రిష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చే ఏడాది మార్చిలో జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం టీడీపీ తన కసరత్తుని సిద్ధం చేసింది గుంటూరు క్రిష్ణా జిల్లాల పట్టభద్రుల ఎన్నికలకు మాజీ మంత్రి ఆలపాటి రాజా పేరుని ప్రతిపాదిస్తోంది. ఉభయ గోదావరి జిల్లాలలో చూస్తే పిఠాపురం వర్మ చాన్స్ అందుతున్నారు కానీ వేరే పేర్లు పరిశీలనలో ఉన్నాయి.ఇక వైసీపీ కూడా ఇపుడు ఈ ఎన్నికల మీద ఆసక్తిని చూపుతోంది అని అంటున్నారు. వచ్చే ఏడాది మార్చి అంటే అప్పటికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతుంది. దాంతో పట్టభద్రులలో కూడా మార్పు రావచ్చు అన్న ఆశలతోనే బరిలోకి దిగుతోంది అని అంటున్నారు.పట్టభద్రులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఉపాధి అవకాశాలు అయితే వచ్చే మార్చి లోగా ఇవ్వలేరు. అలాగే నిరుద్యోగ భృతి కూడా చెల్లించే సీన్ ఉండదు, అంతే కాదు కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చే పరిస్థితి కూడా ఉండదు. దాంతో పట్టభద్రుల మనోభావాలు పరిగణనలోకి తీసుకుంటే అసంతృప్తి ఉంటుందని దానిని క్యాష్ చేసుకోవచ్చు అని భావిస్తోందిట వైసీపీ.అంతే కాదు ఇటీవల బెజవాడలో సంభవించిన వరదల విషయంలో ప్రభుత్వం అనుకున్నంతగా పని చేయలేదు అన్న బాధ అసంతృప్తి జనాలలో ఉందని దానిని కూడా ఉపయోగించుకుంటే గెలుపు ఈజీ అవుతుంది అని భావిస్తోంది.ఇక వైసీపీ తరఫున పట్టభద్రుల ఎన్నికల్లో గుంటూరు విజయవాడల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు వైసీపీ కార్మిక నాయకుడు గౌతం రెడ్డి ఉత్సాహం చూపిస్తున్నారు అని అంటున్నారు. ఆయన



జగన్ కి బంధువుగా కూడా ఉన్నారు. అంగబలం అర్థ బలం ఆయనకు ఉన్నాయి.అధికార కూటమిని ఎదిరించి ముందుకు సాగాల్సిన ఈ ఎన్నికల్లో ఆయన ఎంపిక అన్ని విధాలుగా మేలు చేస్తుందని పార్టీ ఆలోచిస్తోందిట. మరో వైపు చూస్తే గోదావరి జిల్లాల్లో కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నాయి. వైసీపీ ఇక్కడ కూడా పోటీ చేస్తుందా అన్న చర్చ ఉందిఇవన్నీ పక్కన పెడితే 2023లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలే టీడీపీ రాజకీయ జాతకాన్ని మార్చాయి. మొత్తం మూడు చోట్ల ఆ పార్టీ గెలిచి అధికార వైసీపీకి షాక్ ఇచ్చింది. ఇపుడు అదే తరహాలో తమకు కూడా పట్టభద్రులే దారి చూపిస్తారు అని వైసీపీ నమ్ముతున్నట్లుగా కనిపిస్తోంది. చూడాలి మరి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా కాకుండానే జనంలో అభిప్రాయాలు మారుతాయా అవి వైసీపీకి మేలు చేస్తాయా అన్నది.

# మళ్లీ అదే తప్పు.. చంద్రబాబు మీకేమైంది?



విజయవాడ:తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ జీవితం మొత్తం గడిచిన ఐదేళ్లు పూర్తిగా భిన్నమైనవి. ఈ సూచన ఆయనే స్వయంగా పలుమార్లు చెప్పింది మర్చిపోకూడదు. ఏపీకి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహరించిన సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు తీవ్రమైన ప్రతికూలతను.. గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు. ప్రతి విషయానికి అనునిత్యం పోరాటం చేయాల్సి వచ్చేది. తాము అధికారంలోకి రాగానే వ్యవస్థను ప్రక్షాళన చేయడమే కాదు.. అతి చేసిన అధికారుల సంగతి చూస్తాం.. తప్పుడు విధానాలకు చరమగీతంపాడుతామన్న వ్యాఖ్యలు బోలెడన్నిసార్లు చేశారు.గత ప్రభుత్వంలో అతి చేసిన అధికారుల సంగతి చూడాలని.. అధికారంలోకి రాగానే వారిపై చర్యలు వేటు పడాలని వేలాది వినతులు వెల్లువెత్తిన పరిస్థితి. కట్ చేస్తే.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత చోటు చేసుకుంటున్న పరిణామాలపై తెలుగు తమ్ముళ్లే ఆగ్రహంతో ఉన్నారు. అదెంత ఎక్కువగా అంటే.. ధర్మవరం తెలుగుదేశం పార్టీకి చెందిన వందలాది మంది ఏపీ వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ ఆఫీసు ఎదుట ధర్నా చేసే వరకు వెళ్లింది.ఎందుకిలా? సొంత పార్టీనే అధికారపక్షంగా ఉందా? అన్న సందేహాలు రావొచ్చు. కానీ.. ధర్మవరం తెలుగు తమ్ముళ్ల వాదన వేరేలా ఉంది. గత ప్రభుత్వ హయాంలో అప్పటి వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి అనుకూలంగా పనిచేసి.. తెలుగుదేశం పార్టీ నేతలు.. కార్యకర్తలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిన అప్పటి పురపాలక కమిషన్ మల్లికార్జున్ ను తిరిగి ధర్మవరం ఎలా తీసుకొస్తారంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు మంత్రి ఆఫీసు ఎదుట పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు.తమను ఇబ్బందులకు గురి చేసిన వెంటనే కమిషనర్ ను ధర్మవరానికి ఎలా తీసుకువెళతారని ప్రశ్నించడంతో పాటు..కమిషనర్ ను బయటకు పంపేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అక్కడి ప్రాంతం మొత్తం నిండిపోయింది. ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో భద్రతమధ్య కమిషనర్ మల్లికార్జునను మంత్రి ఆఫీసు నుంచి పోలీసుల వాహనంలో బలవంతంగా చూస్తున్నారు.అనంతరం మంత్రి ఆఫీసు నుంచి బయటకు వచ్చారు. ఆ వెంటనే టీడీపీ శ్రేణులు మొత్తం ఆయన్ను చుట్టుముట్టి.. బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు నందిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకొని.. తెలుగు తమ్ముళ్లను బలవంతంగా పక్కకు పంపారు.అనంతరం మంత్రి వెళ్లిపోయారు. గత ప్రభుత్వానికి కొమ్ముకాసిన అధికారులను ఏ రీతిలో దగ్గరకు చేర్చుకుంటారన్నది టీడీపీ తమ్ముళ్ల వాదనగా మారింది. ఏపీ మంత్రి సత్యకుమార్ బీజేపీకి చెందిన వారన్న విషయం తెలిసిందే.ఈ వ్యవహారంపై స్థానిక తమ్ముళ్లు చంద్రబాబు తీరును తప్పుపడుతున్నారు. తమఅధినేతకు ఏమైందో మీకు అర్థం కావట్ దానికి. కనీసం తమను వేధింపులకు గురి చేసిన అధికారులకీలక పదవులు కట్టబెట్టడం ఏమిటి? అని ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు కాస్త వింటున్నారా?

# వారణాసి ఆలయాల్లో సాయిబాబా విగ్రహాల తొలగింపుపై కాంగ్రెస్, బీజేపీ ఆగ్రహం



లక్నో:సనాతన్ రక్షక్ దళ్ అనే గ్రూపు పిలుపు మేరకు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి ఆలయాల్లో సాయిబాబా విగ్రహాలను తొలగించడం వివాదాస్పదంగా మారింది. వారణాసిలోని బడా గణేష్ ఆలయంలోని సాయి విగ్రహాన్ని సైతం సనాతన్ రక్షక్ దళ్ సభ్యులు తొలగించి, ఆలయం ప్రాంగణం బయట పడేశారు. ఎలాంటి జ్ఞానం లేకుండా సాయిబాబాను పూజిస్తున్నారని, మత గ్రంథాల ప్రకారం అది చెల్లదని ఆలయ ప్రధాన అర్చకుడు రమ్ము గురు చెప్పారు. అన్నపూర్ణ ఆలయం ప్రధాన అర్చకుడు శంకర్ పురి సైతం ఇదే తరహా అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మత గ్రంథాల్లో సాయిబాబాను పూజించడంపై ఎలాంటి ప్రస్తావన లేదని చెప్పారు. వారణాసిలో దేవదేవుడు శివుడికి మాత్రమే పూజలు నిర్వహించాలని సనాతన్ రక్షక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ శర్మ తేల్చి చెప్పారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఇప్పటి వరకూ పది ఆలయాల్లో సాయిబాబా విగ్రహాలను తొలగించినట్టు తెలిపారు. అగస్త్యకుండ, భుటేశ్వర్ ఆలయాల్లో సాయిబాబా విగ్రహాలను కూడా తొలగిస్తామన్నారు.అయితే.. వారణాసిలోని సంత్ రఘువీర్‌దాస్ నగర్‌లోని సాయిబాబా ఆలయ అర్చకుడు సమర్‌ఘోష్ మాత్రం ఈ చర్యలను వ్యతిరేకించారు. ఈ రోజు సనాతనవాదులమని చెప్పుకొంటున్నవారే సాయిబాబా ఆలయాలను గతంలో నిర్మించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు వారే ఆలయాల నుంచి సాయి విగ్రహాలను తొలగిస్తున్నారని అన్నారు. 'దేవుళ్లందరూ ఒక్కటే. ఏ రూపంలోనైనా దేవుడిని చూడొచ్చు. ఇటువంటి చర్యలు సరైనవి కావు. అవి ప్రజల విశ్వాసాలను దెబ్బతీస్తాయి. సమాజంలో వైషమ్యాలను వ్యాప్తి చేస్తాయి' అని ఘోష్ చెప్పారు. సాయిబాబా విగ్రహాలను తొలగించడం తీవ్ర ఆందోళనకలిగించే అంశమని సాయి భక్తుడు వివేక్ శ్రీవాస్తవ అన్నారు. 'కోట్ల మంది సాయి భక్తుల విశ్వాసాన్ని ఈ చర్య దెబ్బతీస్తుంది. దేవుళ్లంతా ఒక్కటే. వారు నమ్మిన రీతిలో దేవుడిని కొలుచుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నది. సాయిబాబా హిందువా? ముస్లిమా? అన్న ప్రశ్న వస్తే.. ఆ భేదాలు సృష్టించింది మనమే. మనుషుల పట్ల దేవుడు వివక్ష చూపడు' అని ఆయన చెప్పారు.ఇది రాజకీయంగా కూడా విమర్శలకు తావిస్తున్నది. పలువురు రాజకీయ నాయకులు ఈ చర్యలను ఖండించారు. మహారాష్ట్రలోని అధికార బీజేపీతోపాటు.. ప్రతిపక్ష కాంగ్రెస్ ఈ చర్యను వ్యతిరేకించాయి. 19వ శతాబ్దినాటి సాధువు అయిన సాయిబాబాను అగౌరవపరిస్తే సహించేది లేదని హెచ్చరించాయి. సాయిబాబా పూజ్యనీయుడని, ఆయనను అవమానిస్తే సహించేది లేదని మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బావన్‌కుళె అన్నారు. సాయి విగ్రహాల తొలగింపు కార్యక్రమాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. కుల, మత, వర్గాలకు సాయిబాబా అతీతుడని కాంగ్రెస్ నేత బాలాసాహెబ్ థోరత్ అన్నారు. వారణాసిలో జరుగుతున్న పరిణామాలు దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

# న్యూఢిల్లీలో డ్రగ్స్ కలకలం...

న్యూఢిల్లీ, దేశ రాజధాని న్యూఢిల్లీలో డ్రగ్స్ కలకలం రేపాయి. దేశ చరిత్రలో అతిపెద్ద డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు ఢిల్లీ పోలీసులు. ఢిల్లీలో సోదాలు నిర్వహించిన పోలీసులు ఏకంగా 560 కేజీలకు పైగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న కొకైన్ విలువ దాదాపు రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు. డ్రగ్స్ మహమ్మారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు కాకుండా చూడటంలో భాగంగా ఢిల్లీ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు బుధవారం అతిపెద్ద డ్రగ్స్ రాకెట్ ఆట కట్టించారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ 2,000 కోట్ల విలువైన 560 కేజీల కొకైన్‌ను స్వాధీనం చేసుకుందని పోలీసులు వెల్లడించారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్ లింకులపై ఆరా తీస్తున్నారు. గత కొన్నేళ్లలో రిపోర్టులు పరిశీలిస్తే కాలేజీ విద్యార్థులు, యువత డ్రగ్స్ కు బానిస అవుతున్నారు. తెలిసి తెలియని వయసులో డబ్బు ఆశ చూపడంతో యువత మత్తు పదార్థాల బారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు.

# బీహార్‌లో ప్రభావం చూపగలడా?

బీహార్:మరో ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న బీహార్‌లో కొత్త రాజకీయ పార్టీ పుట్టుకొచ్చింది. రాజకీయ వ్యూహకర్తగా పనిచేసి, తర్వాత రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిశోర్.. చెప్పినట్టుగానే తన జన్ సూరజ్ మూవ్‌మెంట్‌ను.. జన్ సూరజ్ పార్టీగా బుధవారం పాట్నాలోని వెటర్నరీ కాలేజీ మైదానంలో నిర్వహించిన సభలో ప్రకటించారు. ఈ సందర్భంగానే ఇండియన్ ఫారిన్ సర్వీస్ మాజీ అధికారి మనోజ్ భారతిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపర్చారు. భారతి ఐఐటియన్. దళితుడు. బీహార్‌లోని మధుబని జిల్లాకు చెందినవారు. 'ఈ రోజు ఆయన ఒక దళితుడిగా ఇక్కడ లేరు. ప్రశాంత్ కిశోర్ కంటే మెరుగైన వ్యక్తి కావడంతోనే ఆయనను ఎంపిక చేశాం. ఆయన దళితుడు కావడం యాదృచ్ఛికం' అని ప్రశాంత్ కిశోర్ పాట్నా సభలో చెప్పారు. రాష్ట్రంలో మద్య నిషేధాన్ని ఎత్తివేయడం తమ అజెండాలో ఒక కీలక అంశమన్నారు. మద్య నిషేధం కారణంగా బీహార్ ఏటా 20వేల కోట్ల రూపాయలను నష్టపోతున్నదని, తాము మద్య నిషేధాన్ని ఎత్తివేసి, ఆ డబ్బును ఉత్తమ విద్య, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వినియోగిస్తామని ప్రకటించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయ రంగానికీ అమలు చేయడం ద్వారా రైతులకు సహకరిస్తామని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు పావలా వడ్డీకే రుణాలు అందిస్తామని ప్రకటించారు. వృద్ధులకు నెలకు 2వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని చెప్పారు.ప్రస్తుతం బీహార్‌లో బీజేపీ-జేడీయూ ఐక్య కూటమి అధికారంలో ఉన్నది. మరోవైపు రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్ కలిసి మహాఘట్‌బంధన్‌గా ఉన్నాయి. గాంధీ జయంతి రోజున ఆవిర్భవించిన జన్ సూరజ్ పార్టీ రాకతో రాష్ట్రంలో ఏ కూటమికి సవాలుగా మారుతుందనేది కీలక అంశంగా ఉన్నది. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు మాత్రం జన్ సూరజ్ పార్టీ ప్రభావం నామమాత్రంగానే ఉంటుందని అంటున్నాయి. గతంలో ప్లూరల్స్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ బీహార్ రాజకీయాల్లోకి వచ్చి విఫలమయ్యాయని బీజేపీ అధికార ప్రతినిధి ప్రేమ్ రంజమ్ పటేల్ అన్నారు. బీజేపీ మాజీ ఎమ్మెల్యే సంజయ్ సింగ్ టైగర్.. నోటాకు ఎన్ని ఓట్లు వస్తాయో జన్ సూరజ్ పరిస్థితి కూడా అంతేనని తేల్చిపారేశారు. ప్రశాంత్ కిశోర్‌ను బీజేపీకి బీ టీమ్ అని గతంలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ అభివర్ణించారు. ముస్లింలు, యాదవులు ప్రశాంత్ కిశోర్ వైపు మొగ్గు చూపుతారని తాను



అనుకోవడం లేదని ఆర్జేడీ సీనియర్ నేత అబ్దుల్ బారి సిద్ధిఖీ చెప్పారు. మహాఘట్‌బంధన్ నుంచి లేదా ఎన్డీయే కూటమి నుంచి టికెట్లు లభించనివారికి అదొక వేదికగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. 2025 అసెంబ్లీ ఎన్నికలు రెండు ప్రధాన కూటముల మధ్య ఉంటాయని, జన్ సూరజ్ నామమాత్రమేనని జేడీయూ అధికార ప్రతినిధి రాజీవ్ రంజన్ చెప్పారు. కొత్త పార్టీ పెడతానని జూలై నెలలో ప్రకటించిన ప్రశాంత్ కిశోర్.. తమ పార్టీ రాష్ట్రంలోని మొత్తం 243 సీట్లలో పోటీ చేస్తుందని చెప్పారు.

## పోస్టులు పెట్టిన వారిని వదిలి పెట్టం

సంగారెడ్డి, సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని ఎంపీ రఘునందన్‌రావు స్పష్టం చేశారు. ఒక ఆడబిడ్డను అవమానించేలా పోస్టులు పెట్టడం తగదని హెచ్చరించారు. దుబ్బా క,సిద్దిపేట ,సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. సంగా రెడ్డి గంజి మైదాన్‌లో గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. స్వచ్ఛభారత్‌లో బాగంగా రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు.హైడ్రా గురించి ఎవరిష్టం వచ్చినట్టు వారు అవగాహన లేకుండా మాట్లాడాతున్నారని, దీనిపై సీఎం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హైడ్రాపై వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస చేసినవన్నీ మర్చిపోయి,మా మీద నుంచి బుల్డోజర్లు వెళ్లాలని మాట్లాడ టం విడ్డూరంగా ఉందన్నారు.తప్పు ఎక్కడ జరిగినా.. బుల్డోజర్లు వస్తాయని, బుల్డోజరు తప్పు చేసిన వారి మీద నుంచి తప్పకుండా వెళ్తుందని వ్యాఖ్యానించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com